జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్వర్టైజ్‌మెంట్ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | మంగళవారం 27 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 3 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి





- అమరావతిలో తొలిసారి గణతంత్రదిన వేడుకలు..
- భద్రతా దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్
- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్న అబ్దుల్ నజీర్
- 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడి

**అమరావతి**

రాష్ట్ర స్థాయి 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజధాని అమరావతి నేలపాడులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవనీయులు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పెరేడ్‌ను పరిశీలించి, తన సందేశాన్ని అందించారు. వేడుకల్లో ఇండియన్ ఆర్మీ, కర్నూలు ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్, సీఆర్పీఎఫ్, కేరళ రాష్ట్ర పోలీస్, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్, ఎన్సీసీ (బాయ్స్), ఎన్సీసీ (గరల్స్), - మిగతా3లో





## రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక

- గణతంత్ర దినోత్సవ పరేడ్ జాతీయ గర్వానికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు
- పరేడ్ మన ప్రజాస్వామ్య బలాన్ని, వారసత్వ సంపదను చాటిచెప్పిందని ప్రశంస
- వేడుకల అనంతరం సంప్రదాయాన్ని పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచిన ప్రధాని
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన మోదీకి ఘన స్వాగతం
- భారత భద్రతా వ్యవస్థల శక్తిసామర్థ్యాలు అద్భుతమని కొనియాడిన ప్రధాని

## భిన్నత్వంలో ఏకత్వం..

- తలపాగాతో సందేశమిచ్చిన ప్రధాని మోదీ
- 77వ గణతంత్ర వేడుకల్లో రాజస్థానీ తరహా తలపాగాతో ప్రధాని
- ఎరుపు రంగు టై-డై వస్త్రంపై బంగారు జరీ వర్క్‌తో ప్రత్యేక ఆకర్షణ
- ప్రతి ఏటా విభిన్న సంస్కృతులకు ప్రతీకగా తలపాగాలు ధరిస్తున్న మోదీ
- గతేడాది ఎరుపు, పసుపు రంగుల బాంధేజ్ తలపాగా ధరించిన ప్రధాని





## రష్యాలో కార్మికుల కొరత..

- భారీగా భారతీయుల నియామకానికి రంగం సిద్ధం
- కార్మికుల కొరతతో రష్యాలో భారీగా భారతీయ నియామకాలు
- ఈ ఏడాది 40,000 మందిని తీసుకోనున్నట్లు అంచనా
- కార్మికుల తరలింపుపై ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు
- రష్యాలో 30 లక్షల మంది నైపుణ్య నిపుణుల కొరత



## భారత్ తో ట్రేడ్ డీల్‌కు ఆ ముగ్గురూ అడ్డుపడ్డారు

- ట్రంప్ పై సెనేటర్ విమర్శలు
- ట్రంప్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు
- అధ్యక్షుడిపై ఆరోపణలు గుప్పించిన టెక్సస్ సెనేటర్ టెడ్ క్రూజ్
- టారిఫ్‌లు వద్దన్నందుకు ట్రంప్ తనపై అరిచాడని వెల్లడి

# పాలనలో టెక్నాలజీ వినియోగం పెంచాలి



- సీఎం చంద్రబాబు
- డేటా ఆధారిత పాలనే లక్ష్యం.. ఆర్టీజీఎస్‌పై సీఎం సమీక్ష
- 2026ను 'టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్'గా మార్చాలని పిలుపు
- ప్రభుత్వ సేవల్లో కృత్రిమ మేధ వినియోగం పెంచాలని సీఎం ఆదేశం
- 'మన మిత్ర' ద్వారా ఇప్పటివరకు 1.43 కోట్ల మందికి సేవలు

**అమరావతి**

పాలనలో సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించి, క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. డేటా ఆధారిత పాలనపై మరింత దృష్టి సారిస్తామని, 2026వ సంవత్సరాన్ని 'టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్'గా మార్చాలని ఆయన ఆకాంక్షించారు. అమరావతి లోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... సామర్థ్యం లేని ఉద్యోగులకు - మిగతా3లో



## లోక్ భవన్‌లో తేనీటి విందు ఇచ్చిన గవర్నర్

హాజరైన హైకోర్టు చీఫ్ జస్టిస్, సీఎం, డిప్యూటీ సీఎం దంపతులు

పలువురు మంత్రులు హాజరు

**విజయవాడ**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, గవర్నర్ సతీమణి సమీరా నజీర్ సోమవారం విజయవాడలోని లోక్ భవన్ లాన్స్‌లో తేనీటి విందును సుహృద్భావ వాతావరణంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి - మిగతా3లో




## తగ్గనున్న కార్ల ధరలు!

- భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..
- విజయవంతమైన భారత్ ప్రపంచానికి ఎంతో మేలు చేస్తుందన్న ఈయూ అధ్యక్షురాలు
- భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందానికి రంగం సిద్ధం
- ఈ ఒప్పందంతో 200 కోట్ల మందితో అతిపెద్ద మార్కెట్ ఏర్పాటు
- యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలు భారీగా తగ్గే అవకాశం

# కర్తవ్యపథ్‌లో రిపబ్లిక్ డే

## జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

- కర్తవ్యపథ్‌లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు
- వేడుకలపై పూలవర్షం కురిపించిన 4 ఎంఐ-17 హెలికాప్టర్లు
- పరేడ్‌లో పాల్గొన్న ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక బృందం
- ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థను ప్రదర్శించిన త్రివిధదళాలు



# క్రాస్ రోడ్స్‌లో జగన్ .. సజ్జల వైపా, విజయసాయి వైపా

**విజయవాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కోటరీ రగడ ఇప్పుడు బహిరంగ చర్చకు వచ్చేసింది. పార్టీ ఆవిర్భావం నుండి జగన్ వెన్నంటే ఉండి, 2019 విజయపథంలో కీలక పాత్ర పోషించిన విజయసాయిరెడ్డి, ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి , జగన్‌కు దూరమయ్యారు. కానీ తాను జగన్ కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన సంకేతాలు పంపుతున్నారు. కాకపోతే ప్రస్తుతం ఉన్న సజ్జల కోటరీని బయటకు పంపాలంటున్నారు. దీంతో జగన్ కు ఇప్పుడు కొత్త ఆలోచనలు వచ్చే అవకాశం ఉంది. ఒకప్పుడు జగన్ 'ఏ-2'గా, పార్టీకి వెన్నెముకగా భావించిన విజయసాయిరెడ్డి ఇప్పుడు దూరమయ్యారు. అయితే తాను జగన్‌కు దూరం కాలేదని, తనను జగన్ నుండి ప్రస్తుతం ఉన్న కోటరీ సభ్యులే దూరం చేశారని ఆయన బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి సహా ప్రస్తుతం జగన్ చుట్టూ ఉన్న వారికి కనీస రాజకీయ పరిజ్ఞానం లేదని, వారు జగన్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించడం పార్టీలో ఉన్న తీవ్ర విభేదాలను సూచిస్తోంది. తనను తిరిగి పార్టీ బాధ్యతల్లోకి తీసుకుంటే కూటమిని విడగొట్టి, జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెడతానని ఆయన చేస్తున్న ప్రకటన వైసీపీ శ్రేణుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.వైసీపీ క్షేత్రస్థాయి క్యాడర్‌లో విజయసాయిరెడ్డి పట్ల సానుకూలత కనిపిస్తోంది. 2019 ఎన్నికల సమయంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి, బూత్ స్థాయి వరకు యంత్రాంగాన్ని నడిపించిన ఘనత విజయసాయిరెడ్డిదేనని మెజారిటీ కార్యకర్తలు నమ్ముతున్నారు. అదే సమయంలో 2024 ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయానికి సజ్జల రామకృష్ణారెడ్డి



నేతృత్వంలోని కోటరీ అనుసరించిన అతి విశ్వాసం, కార్యకర్తలకు నేతలను దూరం చేసిన తీరే కారణమని క్యాడర్ బలంగా విశ్వసిస్తోంది. క్షేత్రస్థాయి పరిస్థితులను జగన్ దృష్టికి వెళ్లకుండా అడ్డుకున్నారనే అపవాదు సజ్జల కోటరీపై బలంగా పడింది.ప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డి ఒక కీలకమైన కూడలిలో ఉన్నారు. ఆయన ముందు ప్రధానంగా రెండు మార్గాలు కనిపిస్తున్నాయి: ఒకటి, గడిచిన ఐదేళ్లుగా తన వెన్నంటే ఉండి, పార్టీ విధానాలను నడిపించిన సజ్జల. ప్రస్తుత కోటరీనే నమ్ముకుని ముందుకు సాగడం. రెండు, పాత మిత్రుడిని, వ్యూహకర్తను విశ్వసించి విజయసాయిరెడ్డికి మళ్లీ పగ్గాలు అప్పగించడం. అయితే, జగన్ సాధారణంగా తాను నమ్మిన వారిని వదులుకోవడానికి ఇష్టపడరని, కానీ ఇప్పుడు పార్టీ ఉనికికే ప్రమాదం ఏర్పడిన తరుణంలో ఆయన తన పంథాను మార్చుకుంటారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.విజయసాయిరెడ్డి ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులతో వ్యక్తిగత సంబంధాలను కలిగి ఉన్నారు. ఆయనను పక్కన పెట్టడం వల్ల ఉత్తరాంధ్రతో పాటు పలు జిల్లాల్లో పార్టీ పట్టు కోల్పోయిందనే వాదన ఉంది. మరోవైపు, సజ్జల రామకృష్ణారెడ్డి అన్ని విభాగాలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, అది కేవలం పాలనాపరమైన సలహాలకే పరిమితమైందని, రాజకీయ వ్యూహాల్లో ఆయన విఫలమయ్యారని పార్టీలోని ఒక వర్గం భావిస్తోంది. ఇప్పుడు విజయసాయిరెడ్డి నేరుగా సవాల్ విసురుతున్నందున జగన్ ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అత్యంత పటిష్టంగా ఉంది. ఇటువంటి బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవాలంటే కేవలం సామాజిక సమీకరణాలు మాత్రమే సరిపోవని, రాజకీయంగా చీలికలు తెచ్చే పక్కా వ్యూహాలు అవసరమని విజయసాయిరెడ్డి అభిప్రాయపడుతున్నారు. ఆయనకు ఉన్న పాత నెట్‌వర్క్, రాజకీయ చాణక్యం ఇప్పుడు పార్టీకి అవసరమని క్యాడర్ కోరుకుంటోంది. జగన్ తన కోటరీని ప్రక్షాళన చేయకుండా కేవలం ప్రజల్లోకి వెళ్తే ఫలితం ఉండదని, లోపల వ్యవస్థను మార్చాలని కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో జగన్ కోటరీలో మార్పులు జరిగే అవకాశాలను కొట్టిపారేయలేం. ఒకవేళ విజయసాయిరెడ్డిని జగన్ ఆహ్వానిస్తే సజ్జల కోటరీ బయటకు పోవాల్సి ఉంటుంది. జగన్ ఇప్పటికీ మౌనంగానే ఉంటూ పరిణామాలు గమనిస్తున్నారు. విజయసాయిరెడ్డి చేస్తున్న ప్రతిపాదన జగన్ హృదయాన్ని గెలుచుకుంటుందా లేక కోటరీ గోడలకు తగిలి వెనక్కి వస్తుందా అనేది వేచి చూడాలి.

# గీతం చుట్టూ వివాదం

**విశాఖపట్టణం :** విశాఖపట్నంలోని గీతం విద్యా సంస్థలకు సంబంధించిన భూముల క్రమబద్ధీకరణ అంశం ప్రస్తుతం రాజకీయంగా, జనవరి 30, 2026న జరగనున్న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని అజెండాలో చేర్చడం వివాదానికి దారితీసింది. అది అప్పనంగా భూములు కట్టబెట్టడమేనని వైసీపీ సహా కొంత మంది సామాజికవేత్తలు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఇవి తమకు గతంలో కేటాయించినవేనని గీతం అంటోంది. సుమారు 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరించాలని జీవీఎంసీ ప్రతిపాదించింది. విశాఖలోని అత్యంత ఖరీదైన రుషికొండ, ఎండాడ గ్రామాల్లోని సర్వే నంబర్లు 17/1, 17/28 వంటి చోట్ల ఈ భూములు ఉన్నాయి. గీతం సంస్థ 1980లలో స్థాపించబడింది. అప్పటి నుంచి వివిధ దశల్లో ప్రభుత్వం కేటాయించిన భూములతో పాటు, మరికొంత భూమిని సంస్థ తన అధీనంలో ఉంచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. సుమారు 4 దశాబ్దాలుగా ఈ భూములు ఆ సంస్థ ఆధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భూముల చుట్టూ ఉన్న వివాదం ప్రధానంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో , గీతం సంస్థ సుమారు 40 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని ఆక్రమించిందని ఆరోపిస్తూ రెవెన్యూ అధికారులు కొన్ని ప్రహరీ గోడలను కూల్చివేసి, భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆ భూములకు కంచె వేసి ప్రభుత్వ భూమి అని బోర్డులు కూడా పెట్టారు. అక్కడ ప్రస్తుతం భూముల విలువ భారీగా పెరిగింది. విలువైన భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు తక్కువ ధరకే లేదా ఉచితంగా క్రమబద్ధీకరించడంపై మాజీ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ వంటి మేధావులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, విద్యా సంస్థల అవసరాల దృష్ట్యా ఈ భూములను క్రమబద్ధీకరించాలని భావిస్తోంది. దీనిని జీవీఎంసీ కౌన్సిల్ అజెండాలో 15వ అంశంగా చేర్చారు. కౌన్సిల్ ఆమోదం పొందితే, ప్రభుత్వం నిర్ణయించిన క్రమబద్ధీకరణ ఫీజు చెల్లించి గీతం సంస్థ ఈ భూములను అధికారికంగా పొందవచ్చు.గీతం విద్యాసంస్థల యాజమాన్యం తమపై వస్తున్న ఆక్రమణ ఆరోపణలను మొదటి నుంచి ఖండిస్తూనే ఉంది. సంస్థ ప్రతినిధుల ప్రకారం, గీతం క్యాంపస్ ఉన్న భూమిలో మెజారిటీ భాగం 1980వ దశకంలో అప్పటి ప్రభుత్వం నుంచి అధికారికంగా కేటాయించింది. విద్యాసంస్థల విస్తరణ కోసం అప్పట్లో భూములను ప్రభుత్వం



కేటాయించిందని, తాము నిబంధనలకు విరుద్ధంగా ఏదీ నిర్మించలేదని వారు వాదిస్తున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు, గీతం యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. ఆ భూములకు సంబంధించి తమ వద్ద తగిన పత్రాలు ఉన్నాయని వారు కోర్టుకు సమర్పించారు. అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని వారు వాదించారు. గీతం ఒక లాభాపేక్ష లేని విద్యాసంస్థగా, వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోందని వారి వాదన. క్యాంపస్‌లో ఉన్న ఖాళీ స్థలాలు లేదా వివాదాస్పదంగా మారిన భూములు కూడా క్రీడా మైదానాలుగా, విద్యా సంబంధిత సౌకర్యాల కోసమే వాడుతున్నామని వారు చెబుతున్నారు. దశాబ్దాల కాలంగా సంస్థ ఆధీనంలో ఉన్న భూములను ఇప్పుడు ఆక్రమణలుగా పరిగణించడం సరికాదని వారి అభిప్రాయం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైనా సాంకేతిక కారణాల వల్ల భూమి కేటాయింపులో లోపాలు ఉంటే, ప్రస్తుత ప్రభుత్వ జీవోల ప్రకారం నిర్ణీత రుసుము చెల్లించి ఆ భూములను క్రమబద్ధీకరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని సంస్థ గతంలోనూ సూచించింది. గీతం సంస్థ వాదన ప్రకారం, వారు ఏ భూమినీ ఉద్దేశపూర్వకంగా ఆక్రమించ లేదు. 40 ఏళ్లుగా విద్యా సేవలు అందిస్తున్న సంస్థపై రాజకీయ కారణాలతోనే ఆరోపణలు వస్తున్నాయని, చట్టపరంగా తమకు హక్కులు ఉన్నాయని వారంటున్నారు. గీతం యాజమాన్యం రాజకీయ కుటుంబం. ప్రస్తుతం విశాఖ ఎంపీగా ఉన్న భరత్ విద్యాసంస్థ వ్యవహారాలు చూస్తున్నారు. మాజీ ఎంపీ ఎంవీవీఎస్ మూర్తి మనవడు భరత్. ఆయన బాలకృష్ణ అల్లుడు కూడా. అంటే సీఎం చంద్రబాబుకు సమీప బంధువే. రాజకీయ కుటుంబం కావడంతో ఈ వ్యవహారంపై మరిన్ని ఆరోపణలు వస్తున్నాయి. ఆ భూములు దశాబ్దాలుగా విద్యా సంస్థ అవసరాలకు వాడుతున్నా ఆ విషయం ఎక్కడా బయటకు రాకుండా ఆరోపణలు చేస్తున్నారని భరత్ వర్గీయులు అంటున్నారు. మొత్తానికి ఈ వివాదం రాజకీయ మలుపులు తిరగడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఏడాదిలో విమానాల అద్దెకే 14 కోట్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక విమానాల వినియోగంపై మరోసారి రాజకీయ చర్చ మొదలైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు ఆయన ప్రయాణాలకు సంబంధించిన ఖర్చులు గణనీయంగా పెరిగినట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా నాలుగో త్రైమాసికానికి సంబంధించిన ఖర్చుల కోసం సాధారణ పరిపాలన శాఖతాజాగా జారీ చేసిన ఉత్తర్వులు ఈ అంశాన్ని మరింత హాట్ టాపిక్‌గా మార్చాయి.నాలుగో త్రైమాసికంలో హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల అద్దెల కోసం రాష్ట్ర ఆర్థిక శాఖ రూ.13.65 కోట్లను విడుదల చేసింది. దీనికి సంబంధించిన జీవో వెలువడటంతో ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఒకప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిప్రత్యేక విమానాల ఖర్చుపై తీవ్రంగా విమర్శలు చేసిన చంద్రబాబు, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మరింత ఎక్కువగా ఖర్చు చేస్తున్నారా? అన్న ప్రశ్న రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.ముఖ్యమంత్రి హోదాలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేయాల్సి ఉంటుంది. జిల్లాల మధ్య ప్రయాణాలకు హెలికాప్టర్ లేదా ప్రత్యేక విమానం వినియోగించడం తప్పు కాదన్న అభిప్రాయం కూడా ఉంది. ముఖ్యమంత్రి సమయానికి ఉండే విలువను దృష్టిలో ఉంచుకుంటే, వేగంగా ప్రయాణించాల్సిన అవసరం సహజమేనని కొందరు చెబుతున్నారు. అయితే వివాదానికి కారణమవుతున్నది అధికారిక పర్యటనలకన్నా, వారాంతాల్లో విజయవాడ నుంచి హైదరాబాద్ మధ్య జరిగే ప్రయాణాలే.చంద్రబాబు కుటుంబం హైదరాబాద్‌లో ఉండటంతో వీకెండ్లలో అక్కడికి వెళ్లాల్సి వస్తోంది. ఈ ప్రయాణాలకు ప్రత్యేక విమానాలను వినియోగించడంపై ప్రతిపక్షాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. విపక్ష నేతగా ఉన్న రోజుల్లో ఆయన సాధారణ పౌర విమానాల్లో ప్రయాణించేవారని, సామాన్యులతో కలిసి ప్రయాణించిన సందర్భాలు గుర్తు చేస్తున్నాయి. ముఖ్యమంత్రి అయ్యాక భద్రతా కారణాలు, సమయపరిమితులు ఉండటం సహజమే అయినా, వ్యక్తిగత అవసరాలకు అయ్యే ఖర్చుపై మరింత జాగ్రత్తగా ఉండాల్సిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.అధికారిక గణాంకాల ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల కోసం మొత్తం ఖర్చు రూ.54.63 కోట్లకు చేరింది. తొలి త్రైమాసికంలో రూ.19.12 కోట్లు ఖర్చు కాగా, రెండో మరియు మూడో త్రైమాసికాల్లో రూ.10.92 కోట్ల చొప్పున వెచ్చించారు. తాజాగా నాలుగో త్రైమాసికానికి విడుదల చేసిన రూ.13.65 కోట్లతో మొత్తం వ్యయం రూ.54 కోట్లను దాటింది. ఈ సంఖ్యలు బయటకు రావడంతో విమర్శలు మరింత పెరిగాయి.ప్రత్యేక విమానాల వినియోగం చంద్రబాబుపై విమర్శలకు తరచూ కారణమవుతున్న అంశంగా మారింది. ఈ విషయాన్ని రాజకీయ ప్రత్యర్థులే కాదు, సొంత పార్టీ నేతలు కూడా ప్రస్తావిస్తున్నట్టు వినిపిస్తోంది. అధికారిక బాధ్యతలు, వ్యక్తిగత అవసరాల మధ్య స్పష్టమైన గీత గీయగలిగితే, ఇలాంటి విమర్శలకు తావు లేకుండా ఉంటుందన్న మాట రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తోంది.

## ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ (బాయ్స్ అండ్ గరల్స్), భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బాయ్స్ అండ్ గరల్స్), యూత్ రెడ్ క్రాస్ (బాయ్స్) కంటింజెంట్స్ కవాతును నిర్వహించారు. కవాతులో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఇండియన్ ఆర్మీ కంటింజెంట్ కు మొదటి స్థానం, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్ కు రెండో స్థానం, కాన్సులేషన్ ప్రైజ్ గా కేరళ రాష్ట్ర పోలీస్ కంటింజెంట్ కు అందించారు. పెరేడ్ లో ప్రధానంగా బ్రాస్ బ్యాండ్, పైప్ బ్యాండ్ ఆహుతులను అలరించాయి. పెరేడ్ కు మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ఐజీపీ బీ. రాజకుమారి నోడల్ ఆఫీసర్ గాను, డీఐజీ డా. కె. ఫకీరప్ప కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గాను వ్యవహరించారు. పెరేడ్ కమాండర్ గా జంగారెడ్డి గూడెం ఏఎస్పీ పరేడ్ కమాండర్ ఆర్. సుస్మిత, పెరేడ్ సెకండ్ ఇన్ కమాండ్ ఏపీఎస్పీ మొదటి ఐఆర్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ టీ.ఎన్. శ్రీనివాసరావు, పెరేడ్ అడ్జుటెంట్ కాకినాడ ఏపీఎస్పీ 3 వ బెటాలియన్ ఎం. శివరామకష్ణ లు వ్యవహరించారు. రిపబ్లిక్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దంపతులు, మానవ వనరుల అభివద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు, పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ జే. శ్యామలరావు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా,ఎస్పీ వకుల్ జిందాల్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు హాజరయ్యారు. అమరావతి రాజధానిలో నిర్వహించిన ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్ర ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తూ ఘనంగా ముగిశాయి. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి రాజధానిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర అభివద్ధి, సంక్షేమ పథకాలు, సాంస్కృతిక వారసత్వం, సామాజిక అవగాహన అంశాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలు కనువిందు చేశాయి. శకటాల్లో వందేమాతరం150 సంవత్సరాల ఇతివత్తంగా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ శకటానికి ప్రథమ, మహిళా సంక్షేమమే చంద్రన్న ధ్యేయం తో రూపొందిన సెర్ప్ శకటానికి ద్వితీయ, పెట్టుబడుల ద్వారా ఉపాధి ఇతివత్తంగా రూపొందిన పరిశ్రమల శాఖ శకటానికి తతీయ స్థానాల్లో నిలిచాయి. వీటితోపాటు జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివద్ధి), ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, నైపుణ్యం, ఉపాధి స్కిల్ డవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పర్యాటక శాఖ, జలవనరుల అభివద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖ లు, రైతువ్యవసాయ సాంకేతికత తో వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ లు, మౌలిక వసతులు పెట్టుబడులు, సముద్ర మరియు వైమానిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ (ఖర్చుతగ్గింపు) శక్తి, ఇంధనం నెడ్కాప్ (ఇంధనం), ఉత్పత్తి పరిపూర్ణ, చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖ, స్వచ్ఛ ఆంధ్ పురపాలక పట్టణాభివద్ధి శాఖ (స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్), పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శాఖ, ఆర్టీజిఎస్ శాఖల శకటాలు ప్రభుత్వ సంకల్పం, ప్రజా సంక్షేమ లక్ష్యాలను స్పష్టంగా ఆవిష్కరించాయి. ఆధునిక సాంకేతికతతో పాటు సంప్రదాయ కళారూపాల మేళవింపుతో రూపొందిన శకటాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## పాలనలో టెక్నాలజీ వినియోగం పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

సరైన శిక్షణ ఇచ్చి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాలనలో ఎదురయ్యే అనేక సమస్యలను టెక్నాలజీతో సులభంగా పరిష్కరించవచ్చని అన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వ సేవల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని పెంచాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను (గ్రీవెన్సులు) ఏఐ ద్వారా వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. 'మన మిత్ర' - వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 రకాల ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని, ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరుపై కూడా సీఎం సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

## లోక్ భవన్‌లో తేనీటి విందు ఇచ్చిన గవర్నర్

-మొదటిపేజీ తరువాయి

ఎన్. చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి ఎన్. భువనేశ్వరి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఆయన సతీమణి గుడియా ఠాకూర్, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, ఆయన సతీమణి అన్నా లెజ్నెవా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం, ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కష్ణరాజు, ఐటీ మానవ వనరుల అభివద్ధి మంత్రి ఎన్. లోకేష్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చన్నాయుడు, సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల మంత్రి కె. శ్రీనివాస్, ఎంఎ యుడి మంత్రి పి. నారాయణ, ఎక్సైజ్ మంత్రి కె. రవీంద్ర, రవాణా శాఖ మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్లు, చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, రక్షణ శాఖ సిబ్బంది, క్రీడాకారులు, పద్మ అవార్డు గ్రహీతలు, మీడియా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, మహిళా సర్పంచ్‌లు, మెరిట్ విద్యార్థులు, ఎన్జీఓల ప్రతినిధులు వంటి ప్రత్యేక ఆహ్వానితులు తేనీటి విందుకు హాజరైన ఇతర ప్రముఖులలో ఉన్నారు. ముందుగా, గవర్నర్ అబ్దుల్ నజీర్ వేదిక చుట్టూ వెళ్లి అతిథులందరినీ మర్యాదపూర్వకంగా పలకరించారు.

## మహిళలకు బడ్జెట్ కేటాయింపులు ఎప్పుడు

**విజయవాడ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుపై మరింత దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికల సమయంలో "సూపర్ సిక్స్" హామీలతో ప్రజల ముందుకు వెళ్లిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని హామీలను ఇప్పటికే అమలు చేస్తోంది. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం , ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు మహిళలకు ప్రత్యక్షంగా లాభం చేకూరుస్తున్నాయి. అయితే ఈ హామీల్లో కీలకమైన ఆడబిడ్డ నిధి పథకం అమలుపై ఇప్పటివరకు స్పష్టత లేకపోవడంతో విమర్శలు పెరిగాయి.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల ఈ పథకం ఆలస్యం అవుతోందని ప్రభుత్వం ఇప్పటివరకు వివరణ ఇచ్చింది. అయినా కూడా ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి పెరగడం, లబ్ధిదారులైన మహిళల్లో ఆశలు ఎక్కువ కావడంతో ప్రభుత్వం ఇప్పుడు ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు ఉన్న మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఈ మొత్తాన్ని అమలు చేయాలంటే ప్రభుత్వ ఖజానాపై భారీ భారం పడనుంది. అయినా రాజకీయంగా, సామాజికంగా ఈ పథకం ప్రాధాన్యం ఎక్కువగా ఉండటంతో అమలు తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఎన్నికలు ముగిసి దాదాపు 20 నెలలు గడవడం, త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండటం కూడా ప్రభుత్వ నిర్ణయంపై ప్రభావం చూపినట్లు చెబుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచే ఆడబిడ్డ నిధిని ప్రారంభించాలన్న ఆలోచనతో ఉన్నతస్థాయి చర్చలు జరిగాయని ప్రచారం. నెలనెలా నగదు జమ చేయాలా? లేక సంవత్సరానికి ఒకసారి మొత్తంగా ఇవ్వాలా? అనే అంశాలపై అధికారులు అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం. పథకం అమలుకు అవసరమైన మార్గదర్శకాలు, అర్హతలపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలు ఈ విషయంలో కీలకంగా మారనున్నాయి. ఫిబ్రవరి 14న అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక బడ్జెట్‌తో పాటు వ్యవసాయ, ఇరిగేషన్ రంగాలకు ప్రత్యేక కేటాయింపులు ఉండనున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో సంక్షేమ కార్యక్రమాలకు కూడా పెద్దపీట వేయనున్నట్లు సమాచారం. తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, ఉపాధి కల్పన వంటి హామీల అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తోందని మంత్రులు చెబుతున్నారు. ఆడబిడ్డ నిధిపై బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయనే నమ్మకం ప్రజల్లో పెరుగుతోంది. అయితే కేటాయింపులు చేసినా, వాస్తవంగా ఎప్పటి నుంచి అమలు చేస్తారన్నదే ఇప్పుడు ప్రధాన ఉత్కంఠ. బడ్జెట్ ప్రకటనతో ఈ సందేహాలకు తెరపడుతుందా? లేదంటే మరోసారి ఎదురుచూపులేనా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

# వీధి కుక్కల దాడిలో, 8 గొర్రెలు మృతి

లక్ష రూపాయలు వరకు నష్టం



**దువ్వూరు,జనవరి 26 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండల కేంద్రంలోని అశోక్ నగర్ వీధిలో 8 గొర్రెలు వీధి కుక్కల దాడిలో మృతి చెందాయి. ఈ సంఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగిందని బాధితులు తెలిపారు.అలాగే లక్ష రూపాయలు వరకు నష్టం జరిగినట్లు బాధితుడు బాలకృష్ణ నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.వీధి కుక్కలు బెడద మండలంలో ఎక్కువగా ఉంది. వీటి నివారణకు పంచాయతీ వారు చర్యలు చేపట్టి మూగజీవాలైన గొర్రెలు,మేకలు,కోళ్లు బలికాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన దళిత నాయకులు



**జనవరి 26 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలో రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అని ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడి ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న కోరారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి దళిత నాయకులు గుడికల్ స్వామిదాస్,ముగతి నరసన్న ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వసత్తాక, లౌకిక,ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మనల్ని మనం పాలించుకునేందుకు రూపొందించుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవం అన్నారు. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు.1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొంది 1950 జనవరి 26న స్వపరి పాలన కోసం అమలు లోకి వచ్చిందన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి పునాదులు వేసిందన్నారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోజా ఆర్ట్స్ ఉసేని, హాలహర్వి మాజీ సర్పంచ్ దాసు, గుడికల్ శాంతి రాజు, కులూరు ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# మినర్వాలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు :**
మినర్వా ప్రాంగణంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్కూల్ ప్రిన్సిపల్ శ్రీహరి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. తర్వాత జాతీయ గీతం ఆలపించారు మరియు ఎన్సిసి విద్యార్థులచే మార్చ్ పాస్ట్ జరిగింది. చైర్మన్ ముత్యాల మురళీకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు దేశంలో సాధించిన వివిధ పురోగతిని హైలైట్ చేశారు. విద్యార్థులు నిజాయితీ, అంకితభావం మరియు కృషితో దేశ పురోగతి కోసం పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. మరియు దేశ గౌరవం మరియు సమగ్రతను నిలబెట్టాలని వారిని కోరారు, ఎందుకంటే వారు దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లగలరు. దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను కూడా ఆయన ప్రశంసించారు. విద్యార్థులు గణతంత్ర దినోత్సవం గురించి ఉపన్యాసించారు. పిల్లలకు స్వీట్లు పంపిణీ చేయడంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆనంద్ జోష్ కుమార్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ హరిబాబు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీహరి , వైస్ ప్రిన్సిపల్ లక్ష్మణ్ కుమార్ , ఎన్సిసి ఆఫీసర్ రవికుమార్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ మద్దాల శ్రీనివాస్‌కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసాపత్రం.



**పాలకొల్లు జనవరి 26 ప్రజాజ్యోతి న్యూస్ :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యాలయం, మంగళగిరిలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్?కు ప్రశంసాపత్రం లభించింది.ఎక్సైజ్ శాఖలో విధి నిర్వహణలో చూపిన అంకితభావం, సమర్థతతో పాటు పాలకొల్లు ఎక్సైజ్ శాఖ పరిధిలోని కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులను మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంచే లక్ష్యంతో నిర్వహించిన విస్తృత అవగాహన కార్యక్రమాలు ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి.విధి నిర్వహణతో పాటు యువతను లక్ష్యంగా చేసుకుని మత్తుపదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం, వ్యసన రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయడం వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు శాఖాధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా సీఐ మద్దాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ గౌరవానికి కారణమైన కమిషనర్ చామకూరి శ్రీధర్ (ఐఏఎస్), ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ (ఐపీఎస్), అదనపు కమిషనర్ దేవ కుమార్, డిప్యూటీ కమిషనర్ బి. శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ ప్రభు కుమార్, జిల్లా ఎక్సైజ్ అధికారి ప్రసాద్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే విధి నిర్వహణలో తనకు సహకరించిన సహచర అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకుని బాధ్యతలు నిర్వహిస్తానని పేర్కొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జనవరి 26వ తేదీన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని గౌరవ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు లక్ష్యం

గాజుల ఖాదర్ భాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి




**రాయచోటి జనవరి 26 ప్రజా జ్యోతి :** భారత రాజ్యాంగం భారతదేశానికి సర్వోత్కృష్ట చట్టం భారత రాజ్యాంగం ద్వారా భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందని గాజుల ఖాదర్భాషా పేర్కొన్నారు.సోమవారం నాడు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 26 న భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన తర్వాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించిందని గాజుల ఖాదర్ భాషా తెలిపారు భారత ప్రభుత్వం నిర్మాణం ఎలా ఉండాలి.పరిపాలన ఎలా ఉండాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించిందని శాసన వ్యవస్థ నిర్వాహక వ్యవస్థ న్యాయవ్యవస్థల ఏర్పాటు ఆయా వ్యవస్థల అధికారాలు బాధ్యతలు వాటి మధ్య సమన్వయం ఎలా ఉండాలో అని నిర్దేశించింది ఈరోజు స్వేచ్ఛగా స్వతంత్రంగా దేశమంతటా గణతంత్ర దినోత్సవములు జరుపుకుంటున్నామని తెలిపారు ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారు విద్యార్థులు విద్యార్థినులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారి లక్ష్యమని పేర్కొన్నారు అనంతరం స్కూల్ ఎడ్యుకేషన్ కమిటీ చైర్మన్ బర్కత్ పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు కు చాక్లెట్లు స్వీట్ పంచిపెట్టారు అధ్యాపకులు రెడ్డయ గారు పేద విద్యార్థులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ షరీఫ్ మరియు అధ్యాపకులు అలీ రహంతుల్లా ఫయాజ్ ముహీబ్ రాజు అయిబ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ బొడ్డు రాయిని సైతం వదలని ఆక్రమణదారుడు

రోడ్డు మార్జిన్ ను ఆక్రమించి కంచె

అధికారులు పరిశీలించి ఆక్రమణలు తొలగించాలని గ్రామస్తుల వినతి

ఆక్రమణదారుని పై కన్నెర్ర చేసిన మాజీ ప్రజా ప్రతినిధులు బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జనవరి 26 ప్రజాజ్యోతి :** పామూరు మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలో గల పోతవరం గ్రామ రహదారిని వైసీపీకి చెందిన చెనికల మాల్యాద్రి గ్రామ రహదారిని, గ్రామ బొడ్డు రాయిని సైతం యదేచ్ఛగా ఆక్రమించి ఇనుప కంచె వేసి గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేయడం పట్ల కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఈ రహదారిని 2009-14వ సంవత్సరంలో అప్పటి, ప్రస్తుత శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, అప్పటి ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. 2014-19వ సంవత్సరంలో 2 కోట్ల రూపాయల నిధులతో అధికారుల పర్యవేక్షణలో 20 అడుగుల మేర రోడ్డును విస్తీర్ణం చేసి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 2023లో గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు చెనికల మాల్యాద్రి గ్రామ రహదారిని, గ్రామ దేవత బొడ్డురాయిని 10 అడుగుల మేర ఆక్రమించి కంచె వేశారు. ఇదేమి విడ్డూరమని గ్రామస్తులు ప్రశ్నించగా మీ దిక్కున్న వారికి చెప్పుకోమని ఆక్రమణదారుడు సమాధానమిస్తున్నాడని గ్రామస్తులు వాపోయారు. ఈ విషయంపై ఫిబ్రవరి 2వ తేదీన కొత్తగా ఏర్పాటు అయిన మార్కాపురం జిల్లా కలెక్టర్ వారికి గ్రామస్తులతో కలిసి గ్రీవెన్స్ లో అర్జీ ఇవ్వటం జరుగుతుందని దారపనేని, బైరెడ్డి తెలిపారు. గ్రామానికి సంబంధించిన రైతు కూండ్ల వెంకటస్వామి మాట్లాడుతూ సర్వేనెంబర్ 86 లో తాను ఐదు ఎకరాల సెటిల్ మెంట్ భూమిని కొనుగోలు చేసి సాగు చేస్తున్నానని అయితే అసైన్మెంట్ ఆక్రమణదారుడు చెనికల మాల్యాద్రి పొలంలోకి వెళ్లేందుకు దారి లేకుండా ఇబ్బంది పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆక్రమణలపై గతంలో పలుమార్లు అధికారులకు అర్జీలు పెట్టిన స్పందన లేదని ప్రస్తుత అధికారులు స్పందించి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తిరుమల లడ్డులో ఎలాంటి కల్తీ లేదు

**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 26(ప్రజా జ్యోతి ప్రతినిధి) :**సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సీబీఐ సిట్ దర్యాప్తులో స్పష్టంగా తేలిన తరువాత,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి గారు బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల టౌన్?లోని కలియుగ ప్రత్యక్ష దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం 101 టెంకాయలు కొట్టడం ద్వారా తన అచంచలమైన భక్తిని, హిందూ ధర్మం పట్ల గాఢమైన గౌరవాన్ని వ్యక్తం చేశారు, దీనివల్ల ఆయన కేవలం భక్తిపూర్వక కార్యాచరణలోనే కాకుండా, గతంలో రాజకీయ ప్రయోజనాల కోసం తిరుమల లడ్డూకి కల్తీ నెయ్యి, జంతు కొవ్వు, ఫిష్ ఆయిల్ వాడినట్లు చేసిన దుష్ప్రచారాలన్నీ పూర్తిగా అసత్యమని, దేవుడి పవిత్ర ప్రసాదాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడవద్దని, భక్తుల విశ్వాసం ఎప్పటికీ అజేయమని, సత్యం ఎల్లప్పుడూ ధ్రువంగా నిలుస్తుందని ప్రజలకు స్పష్టమైన సందేశం ఇవ్వగలిగారు.ఈ కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించబడగా, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, హిందూ ధర్మం రాజకీయ ఆటబొమ్మ కాదని, పవిత్ర ప్రసాదంపై అసత్య ప్రచారం చేసినవారిపై ప్రజల తీర్పు తప్పనిసరిగా ఉంటుందని మరోసారి బలంగా తెలియజేశారు, అలాగే భక్తుల విశ్వాసం, సంప్రదాయాల గౌరవం, ధర్మం, న్యాయం, సత్యం విలువలను దేశంలోని ప్రతి వ్యక్తికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మరోసారి గుర్తు చేస్తూ, కలియుగ ప్రత్యక్ష దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రతను, వారి భక్తుల విశ్వాసాన్ని పరిరక్షించడంలో ప్రతిష్టాత్మక ఉదా"గా నిలిచింది.ఈ పూజ కార్యక్రమం ద్వారా భక్తులు, పార్టీ నాయకులు, సామాజిక నాయకులు మరియు ప్రాంతీయ ప్రజలందరూ మిళితంగా పాల్గొని హిందూ ధర్మం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునే అంశం కాదు, పవిత్ర ప్రసాదంపై అసత్య ప్రచారం చేయడం భక్తుల విశ్వాసంతో ఆడుకోవడం మాత్రమేనని, ప్రజల అభిప్రాయంలో ఈ ఘటన సత్యానికి, ధర్మానికి, భక్తి గౌరవానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం భాష, రాజశేఖర్, కాశినాయన మండలం పార్టీ మండల అధ్యక్షుడు హనుమంత రెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్, ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్ ,రాష్ట్ర , జిల్లా, నియోజకవర్గ , మండలం అనుబంధం విభాగాల నాయకులు మరియు ఎంపీటీసీలు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఈశ్వరమ్మ, తులసి సురేష్, చిత్తగిరి ప్రణీత్ రెడ్డి, బైరెడ్డి జగదీశ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మహ బూబ్ పీర, చెన్నా రాయుడు, గురప్ప, పెసల గణేష్, శివ, జగన్మోహన్ ఆచారి, బాలుడు, సూర్య ప్రసాద్, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, పిచ్చయ్య, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులురెడ్డి, సుబ్బారావు, పీరయ్య, సాయి నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పోరుమామిళ్ల లో సర్పంచి యనమల సుధాకర్ గారి ఆధ్వర్యంలో. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల పట్టణంలోని మేజర్ పంచాయతీ సర్పంచి యనమల సుధాకర్ గారి ఆధ్వర్యంలో. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సర్పంచి యనమల సుధాకర్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పుర ప్రజలు సచివాలయం సిబ్బంది నాయకులు కార్యకర్తలు వార్డు మెంబర్లు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు జాతీయ పతాకానికి గౌరవ వందనం అర్పించారు.ఈ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్. మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను బాధ్యతలను గౌరవిస్తూ దేశ ఐక్యత సమగ్రత కోసం మనమందరము ఒకటిగా ముందుకు సాగుదాం,, దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతతో పనిచేయాలని, ముఖ్యంగా పరిశుభ్రత, పారదర్శకత మరియు ప్రజా సేవల పట్ల కట్టుబాటుతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ సచివాలయ సిబ్బంది పోరుమామిళ్ల పంచాయతీ వార్డు మెంబర్లు , నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**డోన్ ప్రజా జ్యోతి :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని డోన్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని, ప్రజాస్వామ్య విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, తమ విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న ఉద్యోగులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసి, వారి సేవలను ప్రశంసించారు. ఇలాంటి ఉద్యోగుల కృషి వల్లనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతోందని తెలిపారు.

# పోడూరు తహసీల్దార్ కార్యాలయం లో రిపబ్లిక్ వేడుకలు.

ఉత్తమ పనితీరు కనపర్చిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు.




**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 26.:** పోడూరు తాహసిల్దార్ వారి కార్యాలయంలో సోమవారం రిపబ్లిక్ వేడుకలు జరిగాయి. తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ వేడుకలలో ఎంపీపీ సబ్బితి సుమంగళి. వైస్ ఎంపీపీ జి సత్యనారాయణ టీడీపి మండల ప్రెసిడెంట్ రుద్రరాజు రమేష్ రాజు రమేష్ రాజు మండల టీడీపీ నాయకులు గణపతినీడి రాంబాబు ఎంపీడీఓ బి మంగా కుమారి మండల విద్యా శాఖాధికారి విజయకుమార్ కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. పోడూరు తహసిల్దార్ కార్యాలయం లో పని చేస్తూ విధులలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారికీ నరసాపురం అర్ డి ఓ దాసి రాజు గారి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్నవారిలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబు, సీనియర్ అసిస్టెంట్. కృపా రాజు, పోలవరం గ్రామ సర్వేయర్, బి. ఎల్లారమ్మ, వద్దిపర్రు వీఆర్వో కె శ్రీనివాస్, పెనుమదం వీఆర్వో, యస్ బి ఇందిర జగన్నాధపురం వి అర్ ఏ. డి కాశి అన్నపూర్ణ లు ఉన్నారు. వారిని తహసీల్దారు, కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అభినందించారు.

# బి జె పి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**డోన్ ప్రజా జ్యోతి :** జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ అధ్యక్షతన జాతీయ జెండాను ముఖ్యఅతిథిగా హాజరైన పారిశ్రామికవేత్త భాస్కర్ ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ నాయకులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం మన దేశం యొక్క రాజ్యాంగానికి ప్రతీక అని గుర్తు చేసుకుంటూ, స్వాతంత్ర దినోత్సవానికి గణతంత్ర దినోత్సవానికి గల తేడాని గురించి మాట్లాడుకుంటూ, మన దేశ సైనికుల గురించి అలాగే త్రివిధ దళాల గురించి ఈ 77 ఏళ్లలో మనం సాధించిన ఘనత అపూర్వమని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ, సీనియర్ నాయకులు బొగ్గరపు నటరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు బండి కిరణ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉషా లక్ష్మి గారు,పట్టణ అధ్యక్షులు బద్రి సుధాకర్, పట్టణ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం,మండల అధ్యక్షులు బొంకూరి రవికుమార్, జిల్లా ఐటీ కన్వీనర్ వీరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్, ఆకుల విజయ్, వాసు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, కమలేష్, ఓబీసీ జిల్లా కన్వీనర్ ఎక్కలూరి చంద్రశేఖర్, ప్రసాద్, శివ, విజయ్, ఆచారి,విజయ్ భాస్కర్, సేగు లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జెండా వందనం



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,జనవరి 26 :** మండలంలోని 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీ కార్యాలయాల్లో ప్రెస్ క్లబ్ కార్యాలయాల్లో అలాగే వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది.మండలంలోని ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాకర్ల రమణయ్య ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా మహానీయులకు నివాళులర్పించి జాతీయ జెండా ఆవిష్కరించారు.అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రమణయ్య మాట్లాడుతూ,ఎందరో మహానుభావులు ఎన్నో త్యాగాల కృషి ఫలితమే నేటి జెండా రెపరెపలాడటానికి కారణమైందని గుర్తు చేశారు.స్వతంత్ర సమరయోధుల నాయకుల పేర్లను కనీసం మనం స్మరించుకుంటే వాళ్ల త్యాగానికి మనం ఇచ్చిన గౌరవం ఇదేనని నేటి తరం పిల్లలకు తెలియజేసే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు సమాజంలో ఉన్నటువంటి గౌరవప్రదమైన వ్యక్తుల తోపాటు ప్రతి పౌరుని పై ఉందని గుర్తు చేశారు.ఈ రోజుల్లో ప్రతి ఒక్కటి చట్టబద్ధంగా రాజ్యాంగబద్ధంగా నడుస్తుంది అంటే దానికి కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే అన్నారు.రాజ్యాంగం రచించిన తర్వాత పూర్తి స్థాయిలో అమలులోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని నేటి తరంలో రాజ్యాంగ పై అవగాహన, హక్కులపై అవగాహన ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పోతురాజు,ప్రసాదు, చిన్ని,చాంద్ పాషా,రాజేష్, గోపాలరావు,ప్రవీణ్,దావూద్, లక్ష్మణ్,రమేష్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాకలో మిన్నంటిన గణతంత్ర వేడుకలు

### 212 బెటాలియన్ కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కమాండెంట్ దీపక్ కుమార్



**ఎటపాక,జనవరి 26,ప్రజాజ్యోతి:** ఎటపాకలోని 212 బెటాలియన్ ప్రధాన కార్యాలయం సోమవారం దేశభక్తి నినాదాలతో హోరెత్తింది. భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను బెటాలియన్ ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా విచ్చేసి, గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమాండెంట్ సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ.. భారత గణతంత్ర విశిష్టతను, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను గుర్తుచేశారు. దేశ అంతర్గత భద్రతలో సిఆర్?పిఎఫ్ జవాన్లు పోషిస్తున్న పాత్ర వెలకట్టలేనిదని, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి పోలీస్ మెడల్ , మెరిటోరియస్ సర్వీస్ మెడల్ పొందిన సిబ్బంది పేర్లను ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. వారి నిస్వార్థ సేవలు ఇతర జవాన్లకు స్ఫూర్తిదాయకమని కమాండెంట్ కొనియాడారు.ఈ వేడుకల్లో డిప్యూటీ కమాండెంట్లు అజయ్ ప్రతాప్ సింగ్, శర్మ, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్యామ్ కుమార్ నేతావత్, అసిస్టెంట్ కమాండెంట్ రోహిత్ కుమార్ శుక్లాతో పాటు ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో జవాన్లు పాల్గొన్నారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేయడంతో వేడుకలు ఘనంగా ముగిశాయి.

## 77వ ఘనతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న..మాజీ ఎమ్మెల్యే కదిరి



**కనిగిరి జనవరి 26 ప్రజాజ్యోతి :** మనం బ్రిటిష్ పాలన నుండి పూర్తిగా విముక్తి పొంది, మన స్వంత పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నామని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. సోమవారం శీలంవారిపల్లి లోని కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాల లో ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి పాత్ర అనన్యమైనదని ఆయన నేతృత్వంలోని రాజ్యాంగ పరిషత్, దాదాపు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు కష్టపడి, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించింది. ఇది మన దేశంలోని ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సోదరభావం వంటి ప్రాథమిక హక్కులను అందించిందని అన్నారు.మన దేశం కోసం పోరాడిన మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, జవహర్?లాల్ నెహ్రూ వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి వారి కలలను నిజం చేయడానికి మనం కృషి చేయాలని పిలుపు నిచ్చారు .విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకొని సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు .దేశంలో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆర్థికంగా నష్టపోతున్నారని వ్యవసాయ విద్యార్థులు తమ మేధస్సును ఉపయోగించి రైతులకు సలహాలు సూచనలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు నందించాలని సూచించారు .ఈ కార్యక్రమం లో కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, సర్పంచ్ షేక్ బుజ్జి, మాజీ ఎంపీటీసీలు మునగల నారాయణ రెడ్డి, మూరం కాశిరెడ్డి,గోను చంద్రశేఖర్ రెడ్డి, టి బాబురావు,టి లక్ష్మి నారాయణ, మస్తాన్ రెడ్డి, నున్నా నారాయణ, కొట్టె శ్రీను,గ్రామ పెద్దలు, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి విద్యా నిలయం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### 200 మీటర్ల భారీ త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు

### ఆకట్టుకున్న పిరమిడ్ విన్యాసాలు, కోలాట నృత్యాలు




**కనిగిరి జనవరి 26 ప్రజాజ్యోతి :** కనిగిరి పట్టణంలోని ప్రగతి విద్యా నిలయం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్ కొప్పోలు ప్రభాకర్, డైరెక్టర్ కె సందీప్ తొలుత పాఠశాల ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, గౌరవ వందనం చేశారు. గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు పట్టణంలోని ప్రధాన వీధుల్లో 200 మీటర్ల భారీ త్రివర్ణ పతాకంతో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమం పట్టణ ప్రజలను విశేషంగా ఆకర్షించింది. విద్యార్థుల అదేవిధంగా పిరమిడ్ విన్యాసాలు, కోలాట నృత్యాలు సైతం అలరించాయి. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజు భాష, పి ఈ టి కే శ్రీనివాసులు, కోలాట నృత్య మాస్టర్ నాగార్జున, ప్రగతి విద్యా నిలయం ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**దువ్వూరు, జనవరి 26 ( ప్రజా జ్యోతి ) :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం దువ్వూరు మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి, తమ సిబ్బంది తో కలిసి గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి,ఎంపీడీఓ సుబ్బారెడ్డి తమ సిబ్బందితో కలిసి జెండా వందనం చేశారు.పోలీస్ స్టేషన్ ఆవరణంలో దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు జెండా వందనం చేశారు. మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఎఓ అమర్నాథ్ రెడ్డి జెండా వందనం చేశారు. మండల విద్యశాఖ అధికారి కార్యాలయం వద్ద ఎంఈఓ రమణ గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ సురేష్ బాబు, హేమలత, రోషిని మరియు తమ సిబ్బందితో కలిసి జెండా వందనం చేశారు.అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ఎఈ రాజ్ కుమార్ తమ సిబ్బంది తో కలిసి జెండా వందనం చేశారు.మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ,ప్రవేట్ కార్యాలయాల వద్ద మరియు ప్రభుత్వం, ప్రవేట్ పాఠశాలల, కళాశాలల వద్ద 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ వేణు గోపాల్, ఆర్ఐ జాన్సన్,ఈఓపిఆర్డి హరికృష్ణ, పంచాయతీ రాజ్ ఎఈ సుబ్రహ్మణ్యం,సర్పంచ్ చెంద్రాయుడు,ఉప సర్పంచ్ కొట్టె మురళి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రెండోవ సారి దువ్వూరు మండల తెదేపా అధ్యక్షునిగా బోరెడ్డి వెంకటరమణారెడ్డి నియామకం



**దువ్వూరు,జనవరి 26 ( ప్రజా జ్యోతి) :** ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తనపై నమ్మకాన్ని ఉంచి రెండవసారి తనను దువ్వూరు మండల టిడిపి అధ్యక్షునిగా నియమించినందుకు సోమవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మరియు దువ్వూరు మండల టిడిపి నాయకులకు,కార్యకర్తలకు దువ్వూరు మండల తెదేపా అధ్యక్షునిగా బోరెడ్డి వెంకట రమణారెడ్డి ధన్యవాదములు తెలిపారు. దువ్వూరు మండల టిడిపి నాయకులకు,కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు సాయ శక్తుల కృషి చేస్తానని బోరెడ్డి వెంకట రమణారెడ్డి తెలిపారు.

## కంప్యూటర్ ఆపరేటర్ సునీల్ కుమార్ కు ఉత్తమ సేవా అవార్డు.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 26.:** పోడూరు తహసిల్దార్ కార్యాలయంలో టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఆర్. సునీల్ కుమార్ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వం ఇచ్చే ఉత్తమ సేవా అవార్డుకు ఎంపికయ్యారు. ఈ ఉత్తమ సేవా అవార్డును సోమవారం భీమవరం లో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన రిపబ్లిక్ వేడుకలలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వారి చేతుల మీదుగా సునీల్ కుమార్ అందుకున్నారు. సునీల్ కుమార్ అవార్డు అందుకున్న సందర్భంగా పోడూరు తహసీల్దార్ కార్యాలయం రెవెన్యూ అధికారులు, సిబ్బంది, వి ఆర్వోలు హర్షం వెలిబుచ్చారు.

## కంబదూరు ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**కంబదూరు జనవరి 26(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండల కేంద్రం నందు ఉన్న ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆ పాఠశాల హెచ్ఎం మోహన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగ ఫలితమే నేడు భారతీయులుగా మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అబ్దుల్ సలాం, ఆ పాఠశాల చైర్మన్ ఆజాద్, వైస్ చైర్మన్, షహుల్, ఆ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

## వద్దిరాల గ్రామం లో ఉన్న మన గ్రోమోర్ లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**జనవరి 26 మైలవరం :** మైలవరం మండల కేంద్రంలో ఉన్న గ్రోమోర్ రిటైల్ అవుట్లెట్ ప్రాంగణంలో జాతీయ పండుగను పురస్కరించుకుని ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, యువకులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం అందరూ కలిసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సలహాలు అందిస్తూ గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి గ్రోమోర్ సంస్థ కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామంలో దేశభక్తి భావాన్ని మరింత పెంపొందించిందని పాల్గొన్నవారు అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## అవార్డు గ్రహీత మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్



**డోన్ ప్రజాజ్యోతి :** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఉత్తమ ఉద్యోగి అవార్డును ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతులమీదుగా ఈ గౌరవాన్ని పొందిన ఆయన తన అంకితభవంతో మున్సిపల్ అభివృద్ధికి చేసిన కృషిని అభినందించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న మన్నె సుబ్బారెడ్డి



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా డోన్ పట్టణంలో నెహ్రూ నగర్ లోని ఎమ్ ఎస్ ఆర్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చాటకొండ శ్రీనివాసులు, సీనియర్ టిడిపి నాయకులు గండికోట రామసుబ్బయ్య, యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి,సిటి కేబుల్ కిరణ్, మెట్ట మద్దయ్య,కోనేటి కాశీ విశ్వనాథ్, నీలం ప్రభాకర్, హరి ప్రసాద్ రెడ్డి, మిద్దపల్లె గోపాల్, బబ్లూ యాదవ్, గుండాల జగన్, మురళి, మస్తాన్, బ్రహ్మం, ధర్మవరం మల్లిఖార్జున,చంద్ర, సురేష్, ప్రసాద్, దస్తగిరి, ఇదుర్ భాష, రాముడు, శ్రీను, హరి మరియు తదితరులు.

## దొడియం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా గణతంత్ర వేడుకలు



**జనవరి 26 మైలవరం :** మైలవరం మండలం దొడియం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు దేశభక్తి భావాన్ని ప్రతిబింబించేలా వివిధ వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భారత స్వాతంత్ర్య సమరయోధులు, జాతి నాయకులు, సైనికులు, సాంస్కృతిక-భక్తి రూపాలను ప్రతిబింబించే వేషధారణలో చిన్నారులు పాల్గొని సందర్శకులను ఆకట్టుకున్నారు. త్రివర్ణ పతాకాలతో ప్రదర్శన నిర్వహించి దేశభక్తి నినాదాలతో పరిసరాలను మార్మోగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. గణతంత్ర దినోత్సవం దేశ ఐక్యత, రాజ్యాంగ విలువలను గుర్తు చేసే పర్వదినమని వారు పేర్కొన్నారు.

## కవిటం పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ వేడుకలు.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 26.:** పోడూరు మండలం కవిటం పరకాల ట్రస్ట్ భవనం వద్ద పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక యస్ బి ఐ బ్రాంచి మేనేజర్ సతీష్ జాతీయ పతాకావిష్కరణ జరిపారు. విద్యార్థులు దేశ భక్తి గీతాలను అలాపించారు. పరకాల ట్రస్టు కార్యవర్గ నిర్వాహకులు పరకాల మణిబాబు. పరకాల శేఖర్ విద్యార్థులకు స్వీట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. గ్రామ ప్రముఖులు మేడపాటి హరి, వెలగల రెడ్డి, మహిళా సంఘ కార్యదర్శి అరవింద, యస్ బి ఐ బ్రాంచ్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయచోటి జనవరి 26 ప్రజా జ్యోతి :** రాయచోటి శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారంనాడు డెబ్బై ఏడవ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్బంగా శ్రీసాయి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలాజీ అధ్యాపకులకు, విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతిపిత గాంధీజీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ వంటి స్వాతంత్ర్యసమరయోధుల త్యాగ ఫలితమే ఈనాటి స్వతంత్రభారతదేశం అని కావున వారి ఆశయాలకు అనుగు ణంగా అందరూ శాంతి ,అహింసలకు కట్టుబడి భిన్నత్వంలో ఏకత్వానికి అందరి సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు . 77 సంవత్సరాల లో రాజ్యాంగంలో ప్రజల కోసం ,ప్రజాస్వామ్య పాలన కోసం ఎన్నో మార్పులు చేసుకొని సుస్థిరం వైపు భారతదేశం అడుగులు వేస్తున్నదని, శాస్త్ర, సాంకేతిక ,రక్షణ వ్యవసాయ వివిధ రంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించామని తెలియజేశారు . వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ భారత రాజ్యాంగం కుల మతాలకు ,పేద ధనికులకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమానత్వపు హక్కును కల్పించిందని అభిప్రాయపడ్డారు . గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు .

## చింతూరు ఎ పి జి బి మేనేజర్ కు ఉత్తమ అవార్డు



**చింతూరు జనవరి 26 ప్రజాజ్యోతి :** చింతూరు లోని ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామావతు. శ్రీనివాసరావు బ్యాంక్ నిర్వహణ లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డు ప్రకటించింది. ఈ మేరకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పోలవరం జిల్లా కేంద్రం లోసోమవారం నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో జాయింట్ కలెక్టర్, ఐ టీ డి ఎ పి ఓ బచ్చు స్మరణ్ రాజ్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓ యస్ డి పంకజ్ గనోరే, డీఎఫ్ఓ శివకుమార్ , రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ , చింతూరు ఏ ఎస్పీ, రంపచోడవరం డీఎస్పీ సాయి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అవార్డు పొందిన మేనేజర్ శ్రీనివాసరావును బ్యాంకు సిబ్బంది అభినందించి, ప్రశంసించారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా గుండాల ఎంపీటీసీ




**ఎటపాక,జనవరి 26,ప్రజాజ్యోతి:** ఎటపాక మండలం గుండాల గ్రామ పంచాయతీ లోని సచివాలయం సమీపంలో మరియు పినపల్లి హైస్కూల్?లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం లభించినప్పటికీ, అప్పటివరకు దేశానికి సొంత రాజ్యాంగం లేదని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రెండు సంవత్సరాలు 11 నెలలు 18 రోజుల పాటు రాజ్యాంగ ముసాయిదా కమిటీ కృషి ఫలితంగా భారత రాజ్యాంగం రూపొందించబడిందని చెప్పారు. 1950 జనవరి 26న అది అమల్లోకి వచ్చి, ఆ రోజునే భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించిందని వివరించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వమే దేశాన్ని పరిపాలించడమే గణతంత్ర వ్యవస్థ ప్రత్యేకత అని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా మనకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి హక్కులు లభించాయని, వాటితో పాటు పౌరులుగా మనకున్న బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. మంచి విద్యార్థులుగా ఎదగడం, పెద్దలను గౌరవించడం,దేశభక్తిని పెంపొందించుకోవడం దేశానికి మనం చెల్లించే గొప్ప గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండి శీతాలక్ష్మి,తోట శివకుమార్,రావి మాధవరావు, ఎర్ర గొల్ల నరసింహారావు,పేరాల వెంకటేశ్వర్లు,సచివాలయ సెక్రటరీ, పినపల్లి స్కూల్ హెచ్ఎం శ్రీలక్ష్మి,ఎస్ఎంసీ చైర్మన్ సత్యనారాయణ,అడ్వకేట్ అవులూరి సత్యనారాయణ, రాసాల నరసింహారావు,గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం

భీరం శ్రీధర్ రెడ్డి

**జనవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**


77 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమానికి స్కూల్ యాజమాన్యం కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి .డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ , ముఖ్యఅతిథిగా గ్రూప్-1 అధికారి బీరం శ్రీకాంత్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమరయో ధుల త్యాగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను నేర్పిస్తుంది. చదువుతో పాటు మంచి విలువలను అలవరు చుకుంటేనే మీరు రేపటి మంచి పౌరులుగా ఎదుగుతారు. దేశం కోసం, సమాజం కోసం ఉపయోగపడే వ్యక్తులుగా మీరు ఎదగాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలియజేశారు. డైరెక్టర్ శ్రీమతి స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం మన దేశానికి అత్యంత గర్వకారణమైన రోజు. ఈ రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లనే మనకు ఈ స్వేచ్ఛ లభించింది. మీరు చదువులో ముందుండటంతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, బాధ్యతాభావాన్ని కూడా పెంపొందించుకోవాలి. దేశాన్ని ప్రేమించడం అంటే కేవలం మాటల్లో కాదు, మంచి పనుల ద్వారా చూపించడమే అని వివరించారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి లక్ష్యాలతో ముందుకు సాగి, భారతదేశానికి గర్వకారణంగా నిలవాలని ఆశిస్తున్నాను అని తెలియజేశారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాభావం పెంపొందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో కార్యక్రమానికి శోభను చేకూర్చారు. కార్యక్రమం చివరలో దేశ అభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ శ్వేతా ,ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉత్సాహంగా పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగియడంతో స్కూల్ యాజమాన్యం అందరికీ అభినందనలు తెలిపింది.



# ఈసారైనా వచ్చే గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో యాదవ వర్గానికి సర్పంచ్ పదవి దక్కేనా..!!

పలువురు ఓటర్ల అభిప్రాయం....!!

**జి.కొండూరు:(స్పెషల్ స్టోరీ)( జనవరి 26,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మండల కేంద్రమైన జి.కొండూరులో త్వరలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో... ఈసారి అయినా యాదవ వర్గానికి సర్పంచి పదవి దక్కుతుందా...? లేదా ఎప్పటిలాగే బీసీ గౌడ్ వర్గానికి దక్కుతుందా..? అని పలువురు ఓటర్లు చర్చలు జరుపుకుంటున్నారు. ప్రతిసారి జి.కొండూరు గ్రామపంచాయతీ ఎన్నికలు బీసీ వర్గానికి చెందిన గౌడ కులస్తుల మధ్య పోటీ జరుగుతూ... గౌడ వర్గానికి చెందిన వారే గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎంపిక అవుతూ వస్తున్నారు. ఒకవేళ ఎస్సీ రిజర్వేషన్ అయితే ఎస్సి వర్గానికి చెందినవారు సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. అలాగే గ్రామంలో బీసీ వర్గానికి చెందిన గౌడ కులస్తులదే ఎక్కువ ఓటు బ్యాంక్ కలిగి ఉన్నారని చెప్పవచ్చు. అలాగే ఈ యాదవ వర్గానికి చెందిన వారు కూడా తర్వాత అత్యధిక ఓటు బ్యాంకు కలిగి ఉన్నారని చెప్పవచ్చు. ఈ బీసీ వర్గానికి చెందిన యాదవ వర్గం వారు...తెలుగుదేశం పార్టీలోనూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోను,కొందరు నాయకులుగా చలా మనీ అవుతూ ఉన్నారు. మేము ప్రతిసారి బీసీ వర్గానికి చెందిన గౌడ వర్గానికి చెందిన వారిని ఎన్నికల్లో సర్పంచులు గా గెలిపిస్తూ వస్తున్నాము అనే అభిప్రాయం యాదవ వర్గంలోనూ,ఇటు గ్రామంలో పలువురు ఓటర్లోను వారి మనసులో దాగి ఉందని అనడంలో అతియో శక్తి కాదు..!! ఒకవేళ ఆయా పార్టీలు అధిష్టానాలు ఈసారి గ్రామ సర్పంచ్ గా జి.కొండూరుకి బీసీ వర్గానికి చెందిన యాదవ వర్గం పోటీ చేస్తుందని చెబితే,గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోను,అధికార తెలుగుదేశం పార్టీలోనూ...యాదవ వర్గంలో పోటీ చేసే అభ్యర్థులు ఎవరు...?అనే సందేహం పలువురు ఓటర్లు వారి అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ తరుణంలో తెలుగుదేశం పార్టీ తరఫున పార్టీ అధిష్టానం ఆదేశిస్తే సర్పంచ్ గా పోటీ చేసేటందుకు ఆర్థికంగా,బలంగా ఉన్న నాయకులు పటా పంచల నరసింహారావు,నక్కనబోయిన తిరుపతిరావు


పటపంచల నరసింహారావు


నక్కనబోయిన తిరుపతి రావు (ఎన్టీఆర్ )


బాధినేని సీతారామరాజు


కందుల ఏసు రాజు

(ఎన్టీఆర్), అలాగే బాధినేని సీతారామరాజు తదితరులు సర్పంచ్ గా పోటీ చేసే అవకాశాలు లేకపోలేదు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కందుల ఏసు రాజు సర్పంచ్ గా పోటీ చేసే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీలో పటాపంచల నరసింహారావు ప్రజల్లో మంచి గుర్తింపు కలిగిన నాయకుడిగా పేరు గడించారు. పార్టీలో అనేక నామినేట్ పదవులను నిర్వహించారు. ప్రస్తుతం మైలవరం నియోజకవర్గం బిసి సెల్ నాయకులుగా బాధ్యతలు నిర్వహిస్తూ,యాదవ వర్గనికి కమ్యూనిటీకి ఎంతో దోహదపడ్డాడు. తెలుగుదేశం పార్టీలో చురుకైన నాయకుడిగా ప్రజల్లో మంచి ఆదరణ కలిగి ఉన్నడని చెప్పవచ్చు. అలాగే తెలుగుదేశం పార్టీలో మరొక నాయకుడు యువ నేత నక్కనబోయిన తిరుపతిరావు పార్టీలో మంచి గుర్తింపు ఉంది. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చారు. ఎక్కువ యువత ఫాలోయింగ్ ఉన్న యువ నేతగా గుర్తింపు పొందారు. మైలవరం నియోజవర్గం బీసీ అధికార ప్రతినిధిగా అలాగే తెలుగుదేశం పార్టీ జిల్లా సెక్రటరీగా అలాగే మైలవరం నియోజకవర్గం తెలుగు యువత జనరల్ సెక్రటరీగా ఇలా అనేక పదవులు నిర్వహించారు. అలాగే కొత్తూరు వార్డును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తున్న తరుణంలో నక్కనబోయిన తిరుపతిరావు(ఎన్టీఆర్ ) తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేటందుకు ఎంతో కృషి చేశాడని చెప్పవచ్చు. అలాగే మరొక నాయకులు బాదినేని సీతారామరాజు తెలుగుదేశం పార్టీలో మంచి క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా సీతారామరాజుకు గుర్తింపు ఉంది. గతంలో పార్టీలు అనేక పదవులను నిర్వహించాడు. ప్రస్తుతం నీటి సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కందుల ఏసు రాజు సర్పంచ్ గా పోటీ చేసేటందుకు అవకాశాలు లేకపోలేదు. ఏసు రాజు మైలవరం మార్కెట్ డైరెక్టర్ గా గతంలో పనిచేశారు. అలాగే కృష్ణాజిల్లా గొర్రెల.. మేకల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా సెక్రెటరీగా పదవి బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో గొర్రెల...మేకల పంపకం దారుల వృత్తికి ఎంతో తోడ్పాటును అందించారు. అలాగే 1997 సంవత్సరంలో యూత్ కాంగ్రెస్ లీడర్ గా... 1999 సంవత్సరంలో యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీగా మండల బిసి సెల్ అధ్యక్షులుగా ఇలా అనేక పదవులు నిర్వహించి ప్రజల్లో మంచి ఆదరణ కలిగిన నాయకుడు అని చెప్పవచ్చు. ప్రస్తుతం ఎంపీటీసీ మెంబర్ గా కొనసాగుతున్నారు. వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికల్లో యాదవ వర్గానికి... యాదవ వర్గానికి మధ్య పోటీ జరిగితే ఎవరో... ఒకరు సర్పంచ్ కావడం ఖాయం...!! ఒకవేళ బీసీ యాదవ వర్గానికి,బీసీ గౌడ్ వర్గానికి మధ్య సర్పంచ్ గా పోటీ జరిగితే ...ఆసక్తికర పోటీ జరిగే అవకాశం లేకపోలేదు..! ఏది...ఏమైనా ఈసారైనా గ్రామ సర్పంచ్ గా యాదవ వర్గానికి పోటీ చేసేటందుకు ఆయా పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని ఆశిద్దాం...!!

## చదువుతోనే ఉన్నత శిఖరాల అధిరోహణ

ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**ఎటపాక,జనవరి 26ప్రజాజ్యోతి:** విద్యావంతులు దేశానికి ఎంతో అవసరమని, కేవలం చదువుతోనే సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాల మరియు మండల ప్రాథమిక పాఠశాలల్లో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు.'నేనుసైతం' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి,విలేకరి బుడిపిటి నాగార్జున ఆధ్వర్యంలో, పోలీస్ మరియు మోటివేషనల్ స్పీకర్ కేశబోయిన ప్రసాద్ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంగేశ్వరరావు మాట్లాడుతూ.. పేదరికం చదువుకు ఆటంకం కాకూడదని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో అనాథలకు, అగ్నిప్రమాద బాధితులకు, రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు నాగార్జున అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. 15 ఏళ్ల కిందట చిన్న వయసులో సంస్థను స్థాపించి, నిరంతరాయంగా సేవలు అందించడం సామాన్యం కాదని అన్నారు. గత ఏడాది బెంగళూరుకు చెందిన ఐఐఎఫ్ సంస్థ ద్వారా నాగార్జున 'అబ్దుల్ కలాం అవార్డు' అందుకోవడం ఈ ప్రాంతానికే గర్వకారణమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు,సాంఘీక సంక్షేమ శాఖ సంరక్షకుడు పవన్ కుమార్, సర్పంచ్ శివకనకరాజు,ఉప సర్పంచ్ మడకం నరసింహారావు,పాఠశాల చైర్మన్ సుధాకర్ పాల్గొన్నారు. అలాగే వసంతాల శివకుమార్,ఆకుల నాగేంద్రరావు,అమరవరపు రాము, ముక్కెర భద్రరావు, మల్లెల లక్ష్మణరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం

### జాతీయ జెండాను ఆవిష్కరించిన యనుమల మదన్ మోహన్.



**లక్కిరెడ్డిపల్లి, జనవరి 26 ప్రజా జ్యోతి :** మండలంలోస్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనుమల మదన్ మోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించి మండల ప్రజలకు ఘనత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంచి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . యనుమల మదన్ మోహన్ మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మా గాంధీజీ నాయకత్వంలో ఎందరో త్యాగామూర్తులు తమ ప్రాణాలను అర్పించి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారని దశాబ్దాల బానిస సంఖ్యలను తెంచిన ఆ అమరవీరులందరికి ఈరోజు మనం కృతజ్ఞత భావంతో గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1950 జనవరి 26న భారతదేశం గణతంత్ర భారత దేశంగా అవతరించిందని భిన్న కులాలు,భిన్న మతాలు, భాషలు ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వశీగా భారత రాజ్యాంగ సూత్రాన్ని ఆచరిస్తూ భారతదేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని లక్కిరెడ్డిపల్లి మండలాధ్యక్షులు యనమల మదనమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ ,క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం , మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేంద్ర రెడ్డి మండల కార్యదర్శి అమీర్. సీనియర్ నాయకులు ధర్మరాజు,మండ్ల రామాంజనేయులు, సోడి వెంకటేశ్వర్లు యాదవ్,బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, బిజెపి కృష్ణయ్య, మురికినాటి వెంకటరమణ, కావలి ఆంజనేయులు, నాగ మల్లయ్య నాయుడు, యోగాంజుల్ రెడ్డి, రఘురామరాజు, రవి శంకర్ రాయల్ తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, ఐటీడీ పీ అధ్యక్షుడు రౌతు శివశంకర్, బోనాల ధన, హేమంత్, సహదేవ,డీలర్ అన్వర్ భాష, ముక్తార్ అహ్మద్, మక్బుద్, రిజ్వాన్, చలపతి, సంజీవరాజు, ఆదిమూలం గంగయ్య, చింత కుంటపల్లి బాబు, రామచంద్ర, రవి, మర్రిపాటి వెంకటేష్ ,సుబ్బరామయ్య,టిడిపినాయకులుకార్యకర్తలు,తదితరులుపాల్గొన్నారు

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయచోటి జనవరి 26 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటి ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ ముందర 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాథ్ నాయుడు ఆధ్వర్యంలో జెండా విష్కరణ జరిగింది ఈ కార్యక్రమాలలో రంగారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఉండబడినటువంటి ముస్లిం మైనార్టీ హిందూ బంధువులు క్రిస్టియన్స్ అనే తేడా లేకుండా మన భారతదేశాన్ని గర్వపడే విధంగా మేము భారత పౌరులం అని గర్వంగా చెప్పుకుంటూ ఇటువంటి శుభ సందర్భాలు మరెన్నో జరుపుకుంటున్నారు ఇదే విధంగా కుల మతాలకు సంబంధం లేకుండా భారత దేశంలో ఉండబడినటువంటి భారతీయులందరూ సుఖసంతోషాలతో మరి ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో చేసుకోవాలని ఈ కార్యక్రమంలో ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమానికి సిద్ధారెడ్డి రమణ అహ్మద్ బాషా సలీం బాషా రమణయ్య మరి కొంతమంది పాల్గొనడం జరిగింది

## పురపాలక సంఘం కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కనిగిరి జనవరి 26 ప్రజాజ్యోతి :** భారత పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించే దిశగా భారతదేశ గణతంత్ర రాజ్యాంగా ఆవిర్భవించిన పండగ రోజు అని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో దేశంలో రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి పునరంకితమవుదామని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతినబూనుదామని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రూకల్పన చేసిన మహానుభావుల దూరదృష్టిని, వారు మనకు అప్పగించిన విలువలను స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఆ విలువలు కాపాడుకుంటూ, దేశ సమగ్రతను రక్షించేందుకు ప్రజలంతా ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ విలువలు, బాధ్యతలను గుర్తు చేసే ముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి భారత రాజ్యాంగాన్ని మార్గదర్శిగా తీసుకొని, చట్టాని లోబడి ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ , సచివాలయ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రజలకు 77వ గణతంత్ర శుభాకాంక్షలు: భారతీయ అంబేద్కర్ మిషన్



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** భారతీయ అంబేద్కర్ మిషన్ భారత్ స్టేట్ ప్రెసిడెంట్ బుడారి అరుణ్ కుమార్,జాతీయ కార్యదర్శి దేవరపల్లి గోపాల్ అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్న డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రధానంగా యువత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలు కొనసాగించాలన్నారు.యువత ప్రధానంగా భారత రాజ్యాంగం గురించి, భారతీయ చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, హరీష్, వెంకట శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారాలు

### వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రత్యేక గుర్తింపు

### జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఐసీడీఎస్ సిబ్బందికి పురస్కారాలు





**ఏటపాక,జనవరి 26,ప్రజాజ్యోతి:** ప్రభుత్వ రంగ సంస్థల్లో అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించిన వారికి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక గుర్తింపు లభించింది.పోలవరం జిల్లా ఎటపాక మండలానికి చెందిన ఐసీడీఎస్ సిడీపీవో అరుణ, అవేర్ కాలనీ అంగన్వాడీ కార్యకర్త సుశీలలు తమ సేవలకు గాను ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందుకున్నారు.ఈ పురస్కారాలను పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ విభాగంలో వారు అందిస్తున్న సేవలను కలెక్టర్ అభినందిస్తూ కొనియాడారు. పురస్కారాలు అందుకున్న సిబ్బందిని పలువురు మండల స్థాయి అధికారులు, సహచరులు అభినందనలు తెలిపారు.

## శ్రీ స్వామి వివేకానంద స్కూల్లో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కూనవరం,జనవరి 26, ప్రజాజ్యోతి:** కూనవరం మండలం, చదిరేవులగూడెం గ్రామంలో ఉన్న శ్రీ స్వామి వివేకానంద స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకునూరు కృష్ణార్జునరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులు జాతీయ జెండాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి దేశభక్తి భావాన్ని చాటుకున్నారు. తదుపరి విద్యార్థులు దేశభక్తి గీతాలకు పిరమిడ్స్, నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో నోముల రామారావు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కోతులు గుట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కూనవరం,జనవరి 26, ప్రజాజ్యోతి:** కూనవరం మండలం కోతులు గుట్టలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం దేశభక్తి భావాన్ని చాటేలా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ వేడుకల్లో డా. సి. తేజ, డా. ప్రజ్వల, ఆయుర్వేద వైద్యురాలు డా. షమీన్, హెడ్ నర్స్ బి. బొజ్జి, శ్రీనివాసరెడ్డి, దుర్గమ్మ, రాజేశ్వరి, అనసూర్య, రవితేజ, తుష్టి, జోగారావు, నరసమ్మ, తులసి, దిలీప్ కుమార్, రమాదేవి, సతీష్, కార్తీక్, ప్రసాద్, బాలరాజు, మరియమ్మ, బాయమ్మ, లక్ష్మి, అఖిల్, బాపిరాజు, కూర జోగయ్య, భువనేశ్వరి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కర్ణాటక రాష్ట్ర గోవాలో జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు.అలాగే ఆరోజు ఆ మహానుభావులు కష్టపడి పోరాడి జైలు జీవితాలు అనుభవించి స్వతంత్రం తెలేకపోతే మనం ఈరోజు దేశంలో ఇంత స్వతంత్రంగా ఉండేవారు కాదని ఆయన అక్కడ ప్రజలకు తెలియజేశారు తెల్లదొరలు మనల్ని చెప్పుకింద రాయి కంటే ఇంకా హీనంగా చూసేవారని తెలిపారు.కావున యువత కూడా ప్రతి ఒక్కరూ దేశభక్తికి గీతాలను పాడుకొని స్వాతంత్ర సమర యోధుల చిత్ర పటాలకు నివాళులు అర్పించాలని ఆయన తెలియచేశారు

## ఘనంగా చింతూరు ఐటిడిఏ లో గణతంత్ర దినోత్సవం



**చింతూరు జనవరి 26 ప్రజాజ్యోతి :** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఐటిడిఏ చింతూరు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ శుభమ్ నొక్వాల్ తెలిపారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగం ప్రతిపాదించిన స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, న్యాయం వంటి విలువలను ప్రతి పౌరుడు తన దైనందిన జీవితంలో ఆచరణలో పెట్టాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ పిలుపునిచ్చారు. అలాగే గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా ఐటిడిఏ చింతూరు నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టు కారణంగా నష్టపోతున్న నిర్వాసితులకు వీలైనంత త్వరగా ఆర్ & ఆర్ ప్యాకేజీ, ఆర్ & ఆర్ కాలనీల నిర్మాణం, భూ నష్ట పరిహారం, అలాగే గిరిజనులకు భూమికి భూమి వంటి ప్రయోజనాలు అందించే విధంగా అవసరమైన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.గిరిజనుల విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల అభివృద్ధి దిశగా ఐటిడిఏ చింతూరు నిరంతరం కృషి చేస్తోందని పేర్కొంటూ, ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో రామ తులసి , ఐటిడిఏ డి ఈ మురళి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ పుల్లయ్య , జిసిసి మేనేజర్ సుబ్రమణ్యం ;యస్ ఐ రమేష్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎందరో మేధావుల కష్ట ఫలితమే నేటి గణతంత్రం




**బద్వేల్ జనవరి 26 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఎందరో మేధావుల కష్టఫలితమే నేటి గణతంత్రం అని బద్వేల్ నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ దాసరి సుధ అన్నారు. నేడు శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ & పీజీ (అటానమస్) కళాశాలలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జెండా వందనం చేసి ప్రసంగించారు. రాజ్యాంగ రచనలో ఎంతో మంది తమ జీవితాలు త్యాగం చేసి ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించారని, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని తెలిపారు. రాజ్యాంగంలోని హక్కులను సద్వినియోగం చేసుకుంటూ యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎర్రగొల్ల గోపాల స్వామి మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు కోసం బాధ్యతగా వ్యవహరించడమే గణతంత్ర రాజ్యానికి మనం ఇచ్చే గౌరవమని అన్నారు.రక్తదానం అనేది ఒక గొప్ప సేవ అని , మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడగలదని కళాశాల పరిపాలన అధికారి రాచపూడి నాగేంద్ర సాయి కృష్ణ అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా రక్త దాన కార్యక్రమం చేపట్టామని ఈ కార్యక్రమం లో 40 మంది బీజిఏ క్యాడేట్స్ రక్తదానం చేశారని ఆయన అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు మనలో మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో 32వ వార్డు కౌన్సిలర్ బండి చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మునేయ్య, బద్వేలు 34 వ వార్డు కౌన్సిలర్ చక్రపాణి ఉమా, కళాశాల ప్రిన్సిపాల్ వినోద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌సీసీ ఏఎన్ఓ లెఫ్టినెంట్ టి. బాల ఓబులేష్, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ షాహిన్, బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు, ఫ్లయింగ్ ఆఫీసర్ రఘు, నావెల్ జూ హజమత్ అలీ, గర్ల్స్ బీజీఏ జూ రాధ పరమేశ్వరి, ఆర్మీ కోఆర్డినేటర్ డా! అశోక్, జూకు డా! రామసుధ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ దేవి అధ్యాపకులు, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం నడుం బిగిద్దాం




**బద్వేల్ జనవరి 26 (ప్రజా జ్యోతి న్యూస్) :** యువతకు మహమ్మారి అయినా మత్తు పదార్థాలు డ్రగ్స్ గంజాయి రహిత సమాజం కోసం అందరం కలిసికట్టుగా నడుం బిగిద్దామని బద్వేల్ డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఓ యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల జోలికి పోవద్దు మీ బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ప్లేకార్డుతో రెవెన్యూ డివిజన్ ఆఫీసు దగ్గర అలాగే స్కూల్ దగ్గర నాలుగు రోడ్ల సెంటర్ లో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేల్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఆదిల్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో తెలిసి తెలియని వయసులో యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని అన్నారు యువతకు అవేర్నెస్ కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు ముఖ్యంగా డ్రగ్స్ గంజాయి వంటి వాటికి బానిసవుతున్నారని తద్వారా తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. బద్వేల్ లో డ్రగ్స్ గంజాయి వాడిన అమ్మిన నేరమని దానికి కఠిన శిక్షలు ఉన్నాయని అన్నారు కావున యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి మార్గంలో నడిచి బద్వేల్ కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలే కాదు యువతను చైతన్య పరిచే కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు అన్నారు భవిష్యత్తులో సదస్సులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు ముడుమాల ఓబుల్ రెడ్డి పట్టణ సహాయ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి నాయకులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

సిపిఎం కూనవరం మండల కమిటీ పిలుపు




**కూనవరం,జనవరి 26, ప్రజాజ్యోతి:** కూనవరం మండల కేంద్రం లోని మార్త శ్రీరామ్మూర్తి భవనంలో సిపిఎం కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని దేశవ్యాప్తంగా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కోట్లాది మంది నిరు పేదలకు ఉపాధి కల్పిస్తూ వారి కడుపు నింపుతున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన రామ్ జి ఉపాధి చట్టాన్ని రద్దు చేసే వరకు సిపిఎం పార్టీగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ పోరాటాన్ని విజయవంతం చేయడానికి జనవరి 30న ప్రతిజ్ఞ కార్యక్రమం ,ఫిబ్రవరి 1 వరకు సంతకాల సేకరణ,ఫిబ్రవరి 2న గ్రామ పంచాయతీ సచివాలయాలకు హాజరుల దరఖాస్తుల సమర్పణ, ఫిబ్రవరి 5న మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పాయం సీతారామయ్య మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగమణి, తాళ్లూరి శ్రీనివాసరావు, కూనవరం పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్లుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేరళ గౌతమ్ మోడల్ స్కూల్లో అంగరంగ వైభవంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**రామాపురం జనవరి 26, (ప్రజాజ్యోతి) :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో కేరళ గౌతమ్ మోడల్ స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం రామాపురం సర్కిల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షఫీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులు జాతీయ జెండాలతో రామాపురంలో ర్యాలీ నిర్వహించి దేశభక్తి భావాన్ని చాటుకున్నారు.తదుపరి విద్యార్థులు దేశభక్తి గీతాలకు , నృత్య ప్రదర్శనలతో అలరించారు. వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్య క్రమంలో డైరెక్టర్ మద్దిరేవుల రవికుమార్ రెడ్డి మరియు ఇంచార్జ శ్రీజిత్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మోతుగూడెంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మోతుగూడెం,జనవరి 26,ప్రజాజ్యోతి:** మోతుగూడెం ఐ.ఎన్.టి యు.సి--327 యూనియన్ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ రీజినల్ సెక్రటరీ పి. ఆనంద్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్.వి. రమణ, బ్రాంచ్ సెక్రటరీ టి. దుర్గా ప్రసాద్, బ్రాంచ్ ప్రెసిడెంట్ పి. శ్రీను, జేఏఓ ఎస్.ఎ. నరసింహమూర్తి పాల్గొన్నారు. అలాగే శర్మ, చే. రాము, చే. రాంప్రసాద్, ఎన్. సత్తి బాబు, చే. అప్పారావు తదితర సభ్యులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.దేశభక్తి నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగగా, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

### మోతుగూడెం,పోల్లూరు 1104 యూనియన్ కార్యాలయాల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మోతుగూడెం,జనవరి 26, ప్రజాజ్యోతి:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని లోయర్ సీలేరు బ్రాంచ్ పరిది లోని మోతుగూడెం, పోల్లూరు 1104 యూనియన్ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మోతుగూడెం 1104 యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ మెంబర్ కోరా దాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ విలువలు, దేశ భక్తిపై ప్రసంగించారు. అలాగే పోల్లూరు 1104 యూనియన్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో సీనియర్ మెంబర్ కృష్ణ స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం,గణతంత్ర విలువల ప్రాధాన్యతను నాయకులు వివరించారు.ఈ కార్యక్రమాల్లో రీజినల్ సెక్రటరీ కిరణ్, దార బాబు,సతీష్ కుమార్, శ్రీనివాస్, మల్లిఖార్జునతో పాటు ఇతర నాయకులు, యూనియన్ మెంబర్లు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భవన్,ప్రజావేదికలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**కళ్యాణదుర్గం :జనవరి 26,(ప్రజా జ్యోతి).డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతీ ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, రూపొందించుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 77 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వారి సూచనలతో నేడు అనంతపురం రోడ్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద టీడీపీ సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు,టీడీపీ అనుబంధ కమిటీల నాయకులు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు.అనంతరం ఎమ్మెల్యే గారి కార్యాలయం ప్రజావేదిక వద్ద మహాత్మా గాంధీ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా గౌరవ వందనం చేశారు.కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మోరెపల్లి చౌలం మల్లికార్జున,కర్లకుంట రామాంజనేయులు,వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్,పట్టణ టీడీపీ అధ్యక్షులు శర్మాస్,మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్,మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్,తెలుగుదేశం పార్టీ





పార్లమెంట్ కార్యదర్శి షామీర్,కౌన్సిలర్లు మహాలక్ష్మి వెంకటేష్,అచ్చువల్లి అనిత తిప్పేస్వామి,బాల రాజేశ్వరి,బీకేహెచ్ రాధికరాణి,అబ్రహం,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు గౌని శ్రీనివాసులు రెడ్డి,అబ్దుల్ రహిమాన్,మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప,మార్కెట్ యార్డు డైరెక్టర్ పాలబండ్ల హనుమంత రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కోనంకి అమరబిందు,వడ్డే తిమ్మరాజు,డిష్ మురళి,సునీల్ కుమార్,తాలూకా కురుబ సంఘం అధ్యక్షుడు కామక్కపల్లి నాగరాజు,ఇటుకల రామాంజనేయులు,కునే సాయినాథ్,మునీర్, అన్వర్,జిలాన్, భార్గవ్,శేఖర్,క్లస్టర్ ఇంచార్జులు ఉమేష్,మహేష్,ప్రియ, మణి, అరుణకుమారి,శ్రీనివాసులు,గౌని మంజునాథ్ రెడ్డి,ఒంటిమిద్ది సత్తి,ఊటంకి రామాంజనేయులు, వెంకటేషులు,హరి, అనిల్, ఎరుకల హరి,రామకృష్ణ,మోహన్,రమేష్,గూబనపల్లి గోవింద, మల్లేష్,పెద్దింటి ఎర్రిస్వామి,గట్టు నాగేంద్ర,డిష్ ప్రభాకర్, నబీరసూల్,విజయ్,శ్రీనివాసులు,నరేష్,శ్రీరాములు,టప్పాల్ రాము,బసవరాజు,పెయింటర్ బాబా,నాగప్ప, శ్రీరాములు, ముత్యాలు,సురేష్,మాబు,పసాద్,మంజు,అశోక్,నరసింహ రాజు,మచ్చా మల్లికార్జున,ఎరుకుల రామాంజనేయులు, పూజారి నరేష్,బేరీల రాజు తదితరులు పాల్గొన్నారు..

# ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు

అమరుల త్యాగఫలమే దేశానికి స్వాతంత్ర్యం

ట్రైనింగ్ డి ఎస్ పి: రాజ సింహ రెడ్డి



**ప్యాపిలి జనవరి 26 ప్రజాజ్యోతి:** బ్రిటిష్ వలసవాదుల పాలన నుండి దేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి అమరులైన అమరవీరుల త్యాగ ఫలితశీగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ట్రైనింగ్ డి ఎస్ పి రాజసింహ రెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా ప్యాపిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి ఎంతోమంది త్యాగదనులు పోరాడారని కొనియాడారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశం తో పాటు యావత్ ప్రపంచం గర్వించే విధంగా 1950 జనవరి 26న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం వల్లనే దేశంలో ప్రస్తుతం చట్టాలు నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు.భారతదేశం ఉన్నంతకాలం రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి ఐ వెంకటరామిరెడ్డి, ఎస్ ఐ నాగార్జున ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుల్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 26 :** ఆళ్లగడ్డ పట్టణంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి స్థానిక ఎంపీపీ కార్యాలయం ఆవరణంలో ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి. గౌరవ వందనం సమర్పించారు. ఎంపీడీవో నూర్జహాన్ బేగం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ యుగంధర్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.పట్టణ ఎస్ఐ నగీన సిబ్బంది పాల్గొన్నారు. తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్యాలయం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెద్దకడబూరు జనవరి 26 ( ప్రజా జ్యోతి ) :** మండల, కేంద్రమైన పెద్దకడబూరు వ్యవసాయ కార్యాలయం లో ఘనంగాగణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి సుచరిత కార్యాలయం నందు ఏర్పాటు చేసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని డిలర్స్ తోకలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 200సంవత్సరాలు బ్రిటిష్ వారు మనల్ని పరిపాలించిన తరువాత, మనం స్వతంత్రం సాధించిన అనంతరం ప్రజలకు ఎలా పరిపాలన అందివ్వాలి అనే ఆలోచనతో మన బి.ఆర్ అంబేద్కర్ గారు ప్రపంచంలో అతి పెద్ద నిఘంటువుగా రాజ్యాంగాన్ని రచించి,పరిపాలనకు సులువుగా ఉండే విధంగా రాజ్యాంగాన్ని అనువదించి 1950వ ఏట అమలులోకి తీసుకొని రావడం జరిగింది. దీని కారణంగా ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నడుచుకోవాలని సూచిస్తూ అమరులైన దేశకోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ ప్రపంచ దేశాల్లో ఉన్న భారతదేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే మనం అందరూ 2047 స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేయాలని సుచించారు ఈ కార్యక్రమములో సురేష్ నాగరాజు,మల్లేష్, రాఘవేంద్ర, ప్రశాంత్,ఉరుకుందు,శివ, మరియు ఇతర డిలర్స్ పాల్గొన్నారు

# తహసీల్దార్ కార్యాలయం లో 77వ గణతంత్ర దినోత్సవవేడుకలు



**ప్యాపిలి జనవరి 26 ప్రజాజ్యోతి:** జనవరి 26 సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు చాలా ఘనంగా చేయడంజరిగినది.జాతీయ జెండా కు వందన సమర్పణ కార్యక్రమశీ నిర్వహించి, తహసీల్దార్ భారతి మాట్లాడుతూ,మన భారత రాజ్యాంగంలో పొందుపరచిన ప్రజా జీవన విధానాలును, సమాజంలో ప్రజల యొక్క విధులను,హక్కులను తెలియచేస్తూ , మన భారత స్వాతంత్ర్యం రావటానికి కారకులైన ఎందరో మహానుభావులు, వీర వనితల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారిని స్మరించడం జరిగింది. ముఖ్యంగా ఆగస్టు 15 , జనవరి 26 అనే రోజులలో అన్ని మతాలకు సంబంధించిన యువత,విద్యార్థులు, ప్రజలు మన దేశ పండుగ రోజులుగా భావించి, ప్రతి ఒక్కరూ, కనీసం వారికి అందుబాటులో ఉండే ప్రాంతాలలో సమావేశం అయ్యి, మన దేశ జాతీయ పతాక జెండాకు సెల్యూట్ చేయటం మన విధి గా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, గ్రామ రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు.

జెండాను ఆవిష్కరించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య.



**కళ్యాణదుర్గం : జనవరి 26,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కళ్యాణదుర్గం పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం వైసీపీ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య ముఖ్యఅతిథిగా హాజరై,జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.అనంతరం తలారి రంగయ్య మాట్లాడుతూ,దేశానికి రాజ్యాంగం అందించిన హక్కులు,బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేసిందని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ,వారి ఆశయ సాధనలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్టు నారాయణ,వివిధ మండలాల కన్వీనర్లు ఎంపీపీలు జడ్పిటిసిలు స్థానిక నాయకులు,కార్యకర్తలు మరియు అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణతంత్ర దినోత్సవం.



**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 26 :** అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో 77 వ జాతీయ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల కరస్పాండెంట్ ఎం ఎస్ అన్సర్ బాష త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి తెలపడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన సమయం నాటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు. అప్పటికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి పదవి చేపట్టలేదు, దీనితో రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 వ తేదీన రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి గణతంత్ర దినోత్సవం నాడు జెండాను ఆవిష్కరిస్తారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ అహమ్మద్ గారు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రవేశిక భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య , గణతంత్ర దేశంగా అభివర్ణించారు. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా సమానత్వం, ప్రజాస్వామ్యం వంటి ఉత్తమ ఆదర్శాలను, పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని... అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ సమానత్వాన్ని, ప్రాథమిక హక్కులను మన రాజ్యాంగ నిర్మాతలు మనకు అందించారని, అలాంటి మహోన్నత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, రాజ్యాంగబద్ధులై నడుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# జిల్లా అవార్డ్ కి ఎంపిక అయిన రుద్రవరం ఆదర్శ పాఠశాల.



**రుద్రవరం జనవరి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** స్వచ్ఛత, హరిత కార్యక్రమాల అమలులో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ను స్వచ్ఛత ఈవం హరిత విద్యాలయం (ఎస్ హెచ్ వి ఆర్( 5 స్టార్ రేటింగ్ లో ఎంపికై ఈ రోజు రిపబ్లిక్ దినోత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ రాజకుమారి ,జెసి శ్రీ కార్తీక్ , ఎస్పీ సునీల్ షారోన్ జిల్లా విద్యాధికారి జనార్ధన్ రెడ్డి,చేతుల మీదుగా జిల్లా స్వచ్ఛత అవార్డును రుద్రవరం ఆదర్శ పాఠశాల అందుకోవడం జరిగింది అని ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూపాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, మొక్కల నాటకం, హరితావరణ అభివృద్ధి, నీటి సంరక్షణ వంటి అంశాల్లో నిరంతరం చేపట్టిన కార్యక్రమాలు ఈ గుర్తింపుకు ప్రధాన కారణాలుగా నిలిచాయి.ఈ గొప్ప విజయానికి పాఠశాల ప్రిన్సిపాల్ సమర్థవంతమైన నాయకత్వం, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల చురుకైన పాల్గొనడం ముఖ్య భూమిక వహించాయి."స్వచ్ఛత, హరిత భావనలను విద్యార్థుల్లో నాటడం మా ప్రధాన లక్ష్యం. ఈ జిల్లా అవార్డు పాఠశాల కుటుంబమంతా చేసిన సమిష్టి కృషికి ప్రతిఫలం. భవిష్యత్తులో మరింత మెరుగైన కార్యక్రమాలతో రాష్ట్ర స్థాయిలో కూడా గుర్తింపు సాధించేందుకు కృషి చేస్తాము" అని తెలిపారు.ఈ జిల్లా స్థాయి గుర్తింపు ఇచ్చిన జిల్లా అధికారులు కి సమగ్ర శిక్ష అధికారులకి, మండల కేంద్ర అధికారులు కి, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అందరికీ కృషి చేశారు అని అన్నారు.మన రుద్రవరం ఆదర్శ పాఠశాల ప్రతిష్ఠను ఇంకా మరింత పెంచి, ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు, విద్యాశాఖ అధికారులు లక్ష్మి కి, తల్లిదండ్రులుకి, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు కి,గ్రామ ప్రజలకి, ప్రత్యేక ధన్యవాదములు అభినందనలు తెలిపారు.

## మల్లవరం గ్రామంలో ఘనంగా మల్లవరేశ్వర స్వామి దేవస్థానం మూడవ వార్షికోత్సవం



**మోతుగూడెం,జనవరి 26, ప్రజాజ్యోతి :** మల్లవరం గ్రామంలో ఉన్న శ్రీ గౌరీ సమేత మల్లవరేశ్వర స్వామి దేవస్థానం మూడవ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా సోమవారం ఉదయం నుంచే అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజల అనంతరం దేవాలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ చేశారు.కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనంతో ఆధ్యాత్మికానందం పొందారు.ఈ సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు సతీష్ రాఘవన్ తమ అమ్మగారు,కీర్తిశేషులు లక్ష్మీ కుట్టి వారి జ్ఞాపకార్థంగా మల్లవరం గ్రామానికి చెందిన 15 పేద కుటుంబాలకు తమ సొంత ఖర్చులతో చాపలను కొనుగోలు చేసి అందజేశారు.ఈ సేవా కార్యక్రమం అందరి ప్రశంసలను అందుకుంది.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు పేపకాయల శ్రీను, సిహెచ్ రమేష్, ఏ.వి.ఎన్. కామేష్, మల్లికార్జున్, గోవిందరాజు, సిహెచ్ రాజశేఖర్, రాజేంద్ర, బక్క శ్రీను, మణికంఠతో పాటు మల్లవరం, పొల్లూరు, మోతుగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.


## చింతూరు శబరి ప్రెస్ క్లబ్ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చింతూరు, జనవరి26 ( ప్రజాజ్యోతి న్యూస్):** చింతూరు శబరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం శబరి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సత్య ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ప్రెస్ క్లబ్ భవనంపై జాతీయ పతాకాన్ని క్లబ్ అధ్యక్షుడు మస్తాన్ జానీ, సెక్రటరీ ప్రేమ్ నాథ ఆధ్వర్యంలో గర్వంగా ఎగరవేశారు. వెంటనే జాతీయగీతం ఆలాపన తదనంతరం దేశభక్తి నినాదాలతో ప్రాంగణం మార్మోగింది.ఈ సందర్భంగా సీనియర్ రిపోర్టర్లు నరేష్, ప్రేమ్ నాథ్, ఇబ్రహీం, రవి కొబ్బరికాయ కొట్టి భరతమాతకు ఘనంగా నివాళులర్పించారు.వక్తలు మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి పోరాటాలు, ఆశయాలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో శబరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మస్తా జానీ, ఉపాధ్యక్షులు (మనం ) రిపోర్టర్ సత్య ప్రసాద్, సెక్రటరీ ప్రేమనాద్, స్టీరింగ్ కమిటీ సభ్యులు సూర్య నరేష్, పెన్ పవర్ రవి, రేవు సతీష్, శ్రీను, సీనియర్ రిపోర్టర్ ఇబ్రహీం,మరియు ఫిరోజ్? తో పాటు ఇతర శబరి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## ఉత్తమ పిడిఓ గా పద్మజ,జయలక్ష్మి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం




**దువ్వూరు, జనవరి 26 ( ప్రజా జ్యోతి ):** 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ అధికారి గా పద్మజ మరియు పెద్ద జొన్నవరం గ్రామపంచాయతీ డెవలప్మెంట్ అధికారిగా జయలక్ష్మి లకు ఉత్తమ పంచాయతీ అభివృద్ధి అధికారిగా ఎంపిక పట్ల వారికి కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతులమీదుగా ఉత్తమ ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ముగ్గురికి పంచాయతీ అభివృద్ధి అధికారులకు ఉత్తమ అవార్డులు రావడం అందులో దువ్వూరు మండలానికి చెందిన ఇద్దరు పద్మజ, జయలక్ష్మి లకు రావడం జరిగింది.దువ్వూరు మండలంలో ఇరువురుకి ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషమని దువ్వూరు ఎంపీడీవో సుబ్బారెడ్డి, మండల అధికారులు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,రాజకీయ నాయకులు మేధావులు అభినందనలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ తో ప్రశంసా పత్రాన్ని పొందిన సీఐ శ్రీనివాసులు



**ఎమ్మిగనూరు జనవరి 26(ప్రజా జ్యోతి):** కర్నూలు జిల్లాలో పోలీస్ శాఖలో వివిధ కేసులను చేదించడంలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు,పోలీసు సిబ్బందికి డి ఐ జి విక్రాంత్ పాటిల్ (జిల్లా ఇంచార్జ్ ఎస్పీ) కలెక్టర్ సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్లా లు ప్రశంసా పత్రాలను అందజేశారు. రిపబ్లిక్ డే సంద ర్భంగా ఈ ప్రశంసా పత్రాన్నిఅందజేశారు.అందులో భాగంగా ఎమ్మిగనూరు పట్టణ సీఐ శ్రీనివాసులు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వృత్తి పరంగా డ్యూటీలో ప్రతిభ కనబరిచిన సీఐ శ్రీనివాసులును అభినందించారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాల అందుకున్న ప్యాపిలి ఎంపీడీఓ, సీనియర్ అసిస్టెంట్






**ప్యాపిలి జనవరి 26ప్రజాజ్యోతి:** నంద్యాల లో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం ఉత్తమ అధికారులుగా ప్యాపిలి మండల ఎంపీడీవో శ్రీనివాసరావు, రెవెన్యూ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు.ప్యాపిలి మండలం లో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీఓ, సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకుగాను ఈ గుర్తింపు లభించింది. ఈ పురస్కారంవారి సేవలకు మరింత ప్రోత్సాహంగా నిలిచింధని ప్రజలు ప్రశంసించారు. ఇలాంటి అవార్డులే కాక ప్రమోషన్లు పొందాలని ప్రజలు ఆ దేవుని కోరుకుంటున్నారు.

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామికి పూజలు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 26 :** రుద్రవరం మండలంలోని నల్లవాగుపల్లి గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. సోమవారం అహోబిలం లక్ష్మీనరసింహస్వామి పార్వేటఉత్సవాలలో భాగంగా గ్రామంలోని తెలుపులపై కొలువుదీరిన ఉత్సవమూర్తులకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే గ్రామ ఉప సర్పంచ్ రామనాథరెడ్డి ఉత్సవ మూర్తులకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలు,హె చ్,ఎం, సరళ




**ముత్తుకూరు,జనవరి, 26 (ప్రజా జ్యోతి) :** చదువుతోనే ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చని కృష్ణపట్నం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సరళ పిల్లలకు సూచించారు. సోమవారం కృష్ణపట్నం ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు సరళ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. తదుపరి మువెన్నెల జెండా వందనం కార్యక్రమంలో ఆమె పాల్గొని జెండాను ఎగరవేసి జెండా వందనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా స్వతంత్రంగా మాట్లాడే హక్కును భారత రాజ్యాంగం మనకు కల్పించిందని రాజ్యాంగం, విలువలు పట్ల పిల్లలు అవగాహన పెంపొందించుకోవాలని ఆమె అన్నారు. గణతంత్ర విశిష్టత గురించి పిల్లలకు తెలియజేశారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన పలు క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని.విద్యార్థులకు విద్యా సామాగ్ని. పెన్నులు, పెన్సిల్లు, అట్టలు పలు బహుమతులు ప్రధానం జరిగింది. తదుపరి మిఠాయిలు చాక్లెట్లు ను పిల్లలకు పంచిపెట్టారు ఈ కార్యక్రమానికి గ్రామస్తులు ఆనందయ్య, శివరామ ప్రసాద్ శర్మ, వెంకటరమణయ్య,భవాని, సాయి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతూరులో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**చింతూరు,జనవరి 26 ప్రజాజ్యోతి :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తొలుత జాతీయ నాయకులకు చిత్రపటాలకు పూల మాల లు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం జాతీయ జెండాను ప్రిన్సిపల్ ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ విశిష్టతను వివరిస్తూ స్వాతంత్ర్య సంగ్రా మంలో ఎందరో మహానుభావుల త్యాగఫలాలను నేడు మ నం అనుభవిస్తున్నామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు లక్ష్యా లను నిర్దేశించుకుని వాటి సాధనకు క్రమశిక్షణతో కృషి చే యాలన్నారు. వ్యాసరచన,వక్తృత్వం,క్విజ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,బహుమతులు అందజేశారు. కళాశాల వైస్ ప్రిన్సి పాల్ ఎమ్. శేఖర్, రాజనీతి శాస్త్ర విభాగధిపతి ఎస్. అప్ప నమ్మ గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ కార్య క్రమంలో ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. సాయికుమార్, వలంటీర్లు,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పారువేట ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 26 :** రుద్రవరం మండలం ముత్తులూరు గ్రామంలో శ్రీ అహోబిలశ్రీ లక్ష్మి నరసింహ స్వామి పారువేట ఉత్సవాలలో భాగంగా గ్రామ జనసేన పార్టీ నాయకులు ఆహ్వానం మేరకు పర్వేట కార్యక్రమానికి ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ ఇరి గెల రామ పుల్లారెడ్డి,తాలూకా అధికార ప్రతినిధి శ్రీ ఇరి గెల సూర్యనారాయణ రెడ్డి తాలూకా నాయకులు శ్రీ ఇరి గెల రామచంద్ర రెడ్డి, శ్రీ ఇరిగెల విశ్వనాధ్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగెల సుధాకర్ రెడ్డి గ్రామ నాయకులు ప్రహల్లాద రెడ్డి,బండి హరి అక్కల వెంకటరమణ మస్తాన్ మాజీ ఎంపిటిసి నరసింహులు వీరితోపాటు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వోన్నత్తమైనది భారత రాజ్యాంగం

**– ప్రతీ ఒక్క పౌరుడు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి**

**– ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** భారత రాజ్యాంగం సర్వోన్నత్తమమైనది అని ,ప్రతీ ఒక్క పౌరుడు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు,స్తానిక సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సరళ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత చిన్నారులకు వివరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలు,పీడత ప్రజానీకం ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించబడ్డ భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా గొప్పదిగా నిలిచిందని పేర్కొన్నారు. రాజ్యాంగ రచన స్ఫూర్తితో ప్రతి ఒక్క భారతీయుడు గౌరవ ప్రదమైన జీవితాన్ని గడపాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగం సర్వోన్నతమని, హక్కుల చైతన్యం తోనే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందని అన్నారు.ఒక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుని అందుకు అనుగుణంగా క్రమపద్ధతిలో పరిపాలన జరగాలన్నది భారత రాజ్యాంగం యొక్క అంతిమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు సరళ , ఉపాధ్యాయులు ,అంగన్వాడీ టీచర్స్, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , జనసేన నాయకులు సువ్వాడ రామారావు , గుడిపాటి ప్రదీప్ , వార్డ్ నెంబర్స్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాశాఖ కమిటీ అధ్యక్షులు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## భార్య మందలించిందని భర్త ఆత్మహత్య.



**రుద్రవరం జనవరి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** భార్య మందలించిందని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. సోమవారం హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ మాట్లాడుతూ రుద్రవరం మండలంలోని చందలూరు గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి ( 44) అనే వ్యక్తి పండించిన వరి ధాన్యమును విక్రయించి రోజు మద్యం సేవించేవాడు అన్నారు. దీంతో అతని భార్య వసుంధర మనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు ఇలా అయితే ఎలా వారి భవిష్యత్తు వచ్చిన డబ్బునంత తాగడానికి ఖర్చు చేస్తున్నావని భర్తను మందలించిందన్నారు. దీంతో ఆమె భర్త కృష్ణారెడ్డి తనను మందలిస్తారని ఆవేదన చెంది పంటలో ఉపయోగించే గడ్డి మందును తాగాడన్నారు. ఇది గమనించిన భార్య బంధువుల సహాయంతో అతన్ని చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు. అక్కడ పరిస్థితి విషమించడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు. ఆసుపత్రిలో కోలుకోలేక మృతి చెందాడన్నారు. భార్య వసుంధర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## రైతులకు యూరియా పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ



**బి.కోడూరు ప్రజాజ్యోతి న్యూస్ :** బికోడూర్ మండలం పాయలకుంట్ల గ్రామ రైతుసేవ కేంద్రం లో రైతులకు యూరియా పంపిణి కార్యక్రమం లో పాల్గొని , చీణూ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను రైతులు అందరు వినియోగించుకోవాలని , వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన పొందే విధంగా సహకరించాలని కోరారు . ఇందులో అగ్రికల్చర్ అసిస్టెంట్ తాసిన్ గారు , రైతులు , బీజేపీ నాయకులు రవిచంద్ర , నాగేంద్ర , రామసుబ్బారెడ్డి ,ూవీజ డైరెక్టర్ ప్రతాప్ , సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..




**కంబదూరు జనవరి 26(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణంలో సింగల్ విండో అధ్యక్షులు పి బాబయ్య, ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండాను బాబయ్య, ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు బి ఆదినారాయణ, రామాంజనేయులు, ఆ కార్యాలయ సీఈ ఓ ముత్యాలప్ప, జి బాలప్ప, అక్కులప్ప, డీలర్ తలారి ప్రసాద్, పచ్చ తేజ నాథ్ చౌదరి, యు సతీష్ కుమార్, ముత్యాలు, నరేష్, పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

### రెండోవ సారి ఎన్నికైన దువ్వూరు మండల తెదేపా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ నాయకులు



**దువ్వూరు,జనవరి 26 ( ప్రజా జ్యోతి) :** రెండోవ సారి దువ్వూరు మండల తెదేపా అధ్యక్షునిగా ఎన్నికైన బోరెడ్డి వెంకట రమణారెడ్డి కి దువ్వూరు తెదేపా మైనారిటీ నాయకులు సోమవారం వారి స్వగృహంలో పూల మాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహర్ హుస్సేన్,పఠాన్ బందె ఖాన్,ఏకోపల్లె గౌస్ బాష,చిరాకి షరీఫ్, బాష మోదీన్,గుల్లకుంట ఖాదర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు




**జనవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** 77వ గణతంత్ర దినోత్సవం సంధర్భంగా స్థాని క నెహ్రూరోడ్డు ఎమ్మెల్యే కార్యాలయం నందు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి. ఎంతో మంది త్యాగమూర్తుల ఫలితం మనకు ఈ స్వాతంత్ర్యం వచ్చిందని సమరయోధులను స్మరించుకోవడం జరిగినది. అనంతరం గాంధీరోడ్డు లోని గాంధీ విగ్రహానికి పూలమాలలను వేసి స్మరించుకున్న నాయకులు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ,టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య,మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, రాజుపాలెం మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి,టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,ఇవి సుధాకర్ రెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి,ఘంటశాల వెంకటేశ్వర్లు, బేపారి జాకీర్ అహ్మమ్మద్ మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,మండల,గ్రామ స్థాయి నాయకులు ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వి.ఆర్.పురంలో!ఘనంగా!77వ గణతంత్రదినోత్సవ వేడుకలు!..




**వి.ఆర్ పురం,జనవరి26(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రమైన రేఖ పల్లిలో 77వ గణతంత్ర దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే!గణతంత్ర దినోత్సవ వేడుకలనుసోమవారం అత్యంత ఘనంగాజరిగాయి. మండలం లోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాలు,విద్యా సంస్థల్లో త్రివర్ణపతాకం రెపరెపలాడింది.తహశీల్దార్ కార్యాలయంలో,తహసీల్దార్ సరస్వతీ,ఎం.పి.డి.ఓ,కార్యాలయంలో ఎం.పి.డి.ఓ, ఇమ్మానియల్,జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో ముందుగా ఎం.పి.పి,కారం లక్ష్మి, జడ్పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి,రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని,లు రాజ్యాంగ నిర్మాత చిత్రపటాలకు పూలమాలలువేసి, టెంకాయ కొట్టారు.అనంతరం తహశీల్దార్ సరస్వతి,జాతీయ జెండానుఆవిష్కరించారు.ఎం.పి.డి.ఓ,కార్యాలయంలో,ఇమ్మానయేలు,జెండానుఆవిష్కరించి వందనం సమర్పించారు. మండలంలోనిఫారెస్ట్ఆఫీస్,లో రేంజర్ రామ కృష్ణ,కార్యక్రమం నిర్వహించారు. ఏ.ఎస్.డి.ఎస్,సంస్థలో సంస్థ ప్రతినిధులు నిర్వహించారు.రేఖపల్లి సచివాలయం, వివిధగ్రామపం చాయతీలు,సచివాలయాల్లో కార్యదర్శులు,ఇతర అధికారులు జెండాఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు.?ఈ సందర్భంగా!ఎం.పి.పి,కారంలక్ష్మి,జడ్పి.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, మాట్లాడుతూ!భారతరాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈచారిత్రాత్మక రోజున ప్రతి పౌరుడు తమహక్కులతో పాటు బాధ్యతలనుకూడాగుర్తుంచుకోవాలని,కోరారు.రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ,సమానత్వం,అనే ఉన్నతమైనవిలువలతో దేశాన్ని అభివృద్ధిపథంలో ముందుకు నడిపించాలని, వారు ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో,ప్రజాప్రతినిధులు ఎం.పి.టి.సి, పూనెం దీప్ కుమార్,బంధంవిజయలక్ష్మి,ఉపసర్పంచ్ లక్ష్మణ్,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, నియోజకవర్గ బి.సి,సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దార్థ,ప్రధాన కార్యదర్శి పాయం రామారావు,మాజీ జడ్పి.టి.సి,ముత్యాల రామారావు, జనసేన పార్టీ అధ్యక్షులు ములకాలసాయికృష్ణ, సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, వై.సి.పి,కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,జిల్లా నాయకులు చిక్కాల బాలకృష్ణ(బాలు)మండల కార్యదర్శివర్గసభ్యులు పంకుసత్తి బాబు,కారం సుందరయ్య,మండల కార్యవర్గ సభ్యులు పోడియం శ్రీరామ్మూర్తి , పిసా కమిటీ సభ్యులు సారా పాండురాజు, వేటగాని సూరి, నల్లారపు ప్రకాష్ రావు,వివిధ శాఖలఅధికారులు, ఓవివిధ పార్టీల నాయకులు,తదితరులు స్థానిక ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ జన్మదిన వేడుకలు



**తాళ్లపూడి, జనవరి 26, ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కెఎస్ జవహర్ 60 వ పుట్టినరోజు వేడుకలు కొవ్వూరులోని ఆయన నివాస ప్రాంగణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయగోదావరి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, అధికారులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ కు చెందిన చైర్మన్లు ,డైరెక్టర్లు నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో హాజరై జవహర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.తాళ్లపూడి మండలానికి చెందిన జిల్లా తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్ మరియు సిద్ధన రాధాకృష్ణ ఆధ్వర్యంలో 60వ జన్మదిన వేడుక గుర్తుగా 60 కేజీల భారీ కేక్ ను ఏర్పాటు చేసి జవహర్ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. గతంలో జవహర్ ఎమ్మెల్యే , మంత్రిగా మరియు పార్లమెంటు అధ్యక్షుడుగా ఉన్న సమయంలో ప్రతి ఏటా ఇదే తరహాలో సురేంద్ర కుమార్ భారీ కేకును ఏర్పాటు చేసేవారు ఈ భారీ కేక్ ను నాయకులు మరియు అభిమానుల సమక్షంలో జవహర్ తో కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకకు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి జవహర్ ధన్యవాదాలు తెలిపారు

## ఉద్యోగులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలి

**- ఉద్యోగుల సంఘం**



**జనవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని రాష్ట్ర ఉద్యోగుల సంఘం,ఆంధ్రప్రదేశ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షులు ఇంజా సోమశేఖర రెడ్డి పతాకావిష్కరణ చేసి, రాష్ట్ర ఉద్యోగులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఉద్యోగులకు కల్పించిన హక్కులను ప్రభుత్వం కాపాడుతూ ఉద్యోగులపై జరుగు తున్న దాడులను, బెదిరింపులు చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సాయికుమార్, జాయింట్ సెక్రటరీ టి.కిరణ్, కార్యవర్గ సభ్యులు పోలు నాగేంద్రా రెడ్డి,సిపియస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి జనార్దన్ రెడ్డి, విఆర్ఓ సంఘం రాష్ట్ర కార్యదర్శి గురుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి స్కూల్ లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**తాళ్లపూడి, జనవరి 26, ప్రజా జ్యోతి న్యూస్ :** భార తదేశం సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా ఏర్పడిన రోజే గణతంత్ర దినోత్సవం అని మాంటిస్సోరి స్కూల్ కరస్పాండెంట్ వి.వి. అనీష్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో కరస్పాండెంట్ అనీష్ జెండా ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు ప్రత్యేక కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అనీష్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమని దాని ద్వారా దేశంలో ప్రజలు స్వేచ్ఛ, స్వతంత్ర కలిగి ఉండాలనే భావంతో రాజ్యాంగాన్ని రూపొందించి అమలుపరచిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పిల్లలు చేపట్టిన దేశ నాయకుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి పాటలకు విద్యార్థినీ విద్యార్థులు నృత్యం చేశారు. అనేకమంది విద్యార్థులు గణతంత్ర దినోత్సవం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**తాళ్లపూడి, జనవరి 26, ప్రజాజ్యోతి న్యూస్ :** భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక దినాన్ని స్మరించుకుంటూ 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, హాస్పటల్ మరియు పాఠశాలలలో జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య రాజ్యాంగమని, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలతో దేశాన్ని ముందుకు నడిపిస్తుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరించి, దేశ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. గణతంత్ర దినోత్సవం మనకు హక్కులతో పాటు విధులను కూడా గుర్తు చేస్తుందని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని అన్నారు. పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న చిన్న పిల్లల్లో ఎవరికీ తెలియని అంతర్గత శక్తులు దాగి ఉంటాయని వాటిని వెలికి తీసి వారి సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేయాల్సిన బాధ్యత విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులదేనని అన్నారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ గణతంత్ర వేడుకలలో తహసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, ఎస్సై టి రామకృష్ణ, రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ కే రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు నామన పరమేశ్వరరావు, సింహాద్రి జనార్ధన్, ఉడతా వీరేంద్ర, ఏఎంసి వైస్ చైర్మన్ రేకపల్లి మంగామణి, కలిశెట్టి సన్యాసి నాయుడు, ఇందుగుల రామకృష్ణ, గోకవరపు జితేంద్ర రవి, మల్లిపూడి రాజేష్, మలకపల్లి సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జాతీయ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం



**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 26 :** చాగలమర్రి లోని శ్రీ చైతన్య భారతి ఉన్నత పాఠశాల నందు 77వ జాతీయ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల డైరెక్టర్ పొన్నంపల్లి చంద్రమౌళి, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డే అమలు లోకి వచ్చిన విషయాన్ని గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అలాగే చిన్న పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్ లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే నంద్యాల




**జనవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు మండల పరిధిలోని దొరసాని పల్లె గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి.స్థానిక నాయకులు దొరసానిపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ, విద్యా కమిటీ చైర్మన్ రబ్బా సుబ్బలక్షుమ్మ, ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి సాంబశివారెడ్డి,మాజీ సర్పంచ్ పాతకోట భాస్కర్ రెడ్డి,బొర్రా రామాంజనేయులు, ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీబుల్లా,టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాల నివారణ, వ్యవసాయాభివృద్ధిలో అసామాన్య కృషి!..

విపత్తు సహాయం నుంచి వ్యవసాయ పరిరక్షణ వరకు విశిష్ట సేవలు!..

యువతకు ప్రేరణగా నిలిచిన సామాజిక సేవా మార్గం!..

ఏజెన్సీ సేవలకు గుర్తింపుఏ.ఎస్.డి.ఎస్ సంస్థ చైర్మన్ గాంధీబాబు కు జిల్లా అవార్డు !..



**వి.ఆర్.పురం,జనవరి 26(ప్రజాజ్యోతి) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా,పోలవరం జిల్లాలోని వి.ఆర్.పురం మండలం, రేఖపల్లి ఏజెన్సీ సమాజాభివృద్ధికి ఏ.ఎస్.డి.ఎస్, సంస్థ అధినేత ఉండవల్లి గాందీబాబుకు రంపచోడవరంలో! జరిగిన జిల్లాస్థాయి వేడుకలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రశంసాపత్రంతో సత్కారంచేసి గౌరవించింది.సుదీర్ఘ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా జిల్లా తరపున ఈఅవార్డు ప్రదానం చేశారు.ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ చైర్మన్ ఉండవల్లి గాందీబాబు,గత 40 సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో నిరంతరం అద్బుతమైనసేవలందించుతున్నారు.ప్రకృతి వైపరీత్యాల నివారణ, విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ ఉపశమన కార్యక్రమాలు, పునరుద్ధరణ కార్యక్రమాలు, ప్రాంతీయసాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల సంరక్షణ,అభివృద్ధి వారి ప్రధాన కార్యయోజనలు.ఈ కృషి ప్రాంతంప్రజల జీవనోపాధి స్థితిని మెరుగుపరచడంలోదోహదపడింది.వారిపనిశైలి,నిబద్ధత,క్రమశిక్షణ, దూరదృష్టి,సామాజిక శ్రేయస్సుపట్ల గట్టిఅంకితభావం, సమాజం గుర్తించింది.ప్రజల అవసరాలను సున్నితంగా అర్థం చేసుకొని,సమయానుకూల పరిష్కారాలు అందించడంలో వారు ప్రత్యేక పరిశ్రమచేస్తారు. విపత్తుసమయాల్లో తక్షణ సహాయ చర్యలునిర్వహించడం,ప్రకృతి సహజ సిద్ధ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే నవీన పథకాలు అమలు చేయడం ద్వారా వారు సమాజంలో అచంచలమైన విశ్వాసాన్ని సంపాదించారు.ఈవిశిష్టమైన సేవా మార్గాన్నిగుర్తించి,వివిధ సంస్థలు, ప్రభుత్వశాఖలు ఇంతకుముందు అనేక అవార్డులు, సన్మానాలు, ప్రశంసాపత్రాలు వారికి అందచేశాయి.గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో జరిగిన ఈగౌరవం, సంస్థ చేస్తున్నటువంటి సేవా జీవితానికి ఒకమరో గుర్తింపుగా నిలిచింది. సమాజసేవకు అంకితమైన,జీవితం సమాజం లోనియువతరానికి ప్రేరణనిస్తుందని,తెలిపారు.

# సీతాపురం హైస్కూల్‌లో ఉత్సాహంగా క్విజ్ పోటీలు

విజేతలుగా నిలిచిన సీతాపురం, గౌరీదేవిపేట విద్యార్థులు

పూర్వ విద్యార్థుల (1997-98 బ్యాచ్) అభినందనీయ చొరవ

క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు ..

బహుమతులు అందజేసిన ఎటపాక సిఐ కన్నరాజు,ఎస్సై అప్పలరాజు





**ఎటపాక,జనవరి 26,ప్రజాజ్యోతి:** ఎటపాక మండలం సీతాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని 1997–98 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం అంతర్ పాఠశాల స్థాయి క్విజ్ (ప్రశ్నోత్తర) పోటీలను నిర్వహించారు.విద్యార్థుల్లో విజ్ఞానాన్ని, పోటీతత్వాన్ని పెంపొందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.?ఈ పోటీల్లో సీతాపురం, గౌరీదేవిపేట, నెల్లిపాక ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రతిభను చాటారు.ప్రథమ స్థానం: సీతాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు.ద్వితీయ స్థానం: గౌరీదేవిపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు.కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థి, ఎటపాక జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ మాట్లాడుతూ, తాము ఇదే పాఠశాలలో చదివి నాడు వంద శాతం ఉత్తీర్ణత సాధించామని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత విద్యార్థులు కూడా అదే స్ఫూర్తితో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అలాగే, పాఠశాలలో ఉన్న తాగునీటి సమస్యను తమ మిత్ర బృందంతో చర్చించి త్వంలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు.??ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎటపాక సిఐ ఎం.కన్నపరాజు, ఎస్సై జి.అప్పలరాజు విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:?"విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి, చదువుపై దృష్టి సారించాలి. తల్లిదండ్రులు, గురువుల ఆశయాలను నెరవేరుస్తూ దేశానికి గర్వకారణంగా నిలవాలి. క్రమశిక్షణతో కూడిన విద్యే మిమ్మల్ని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతుంది."అని అన్నారు.ఈ కార్యక్రమ విజయవంతంలో పూర్వ విద్యార్థులు సంకా రామకృష్ణ, యశోద, పురుషోత్తం,కొప్పుల శ్రీను, బలభద్రుని రాజశేఖర్, లింగంపల్లి శ్రీను,గుడుమాసు నరేష్?లు కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలో మూడు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాళ్లూరు జిల్లా పరిషత్ పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ దండా వెంకటేశులు.

త్రాగునీటి సమస్య పరిష్కారానికి తన సొంత నిధులతో 30 వేల రూపాయలు పరికరాలు అందజేశారు.









**కంబదూరు మండలం : జనవరి 26 (ప్రజా జ్యోతి),న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల పరిధిలోని పాళ్లూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ దండా వెంకటేశులు,హాజరై జాతీయ జెండాను ఎగరవేసి గౌరవవందనం సమర్పించారు.అనంతరం ఆ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి సమస్య ఉందని తెలుసుకున్న ఆయన త్రాగునీరు సమస్య పరిష్కారానికి తన సొంత నిధులతో 30 వేల రూపాయలు విలువచేసే పరికరాలను అందించడం జరిగింది.త్రాగునీటి సమస్య పరిష్కారం కావడంతో ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి మాజీ ఎంపీపీ దండా వెంకటేశులు ను దుశ్శాలువ పూలమాలతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

చూపరులను ఆకట్టుకున్న విధ్యార్థుల ప్రదర్శనలు



**కూనవరం,జనవరి 26 ప్రజాజ్యోతి:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కూనవరం మండలం మర్రిగూడెం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా వ్యవస్థలో విద్యార్థుల మీద సోషల్ మీడియా ప్రభావం పై ఆందోళన వ్యక్తం చేశారు విద్యార్థి దశలో సెల్ఫోన్ల వినియోగం వల్ల విద్యార్థుల ఆలోచన ధోరణుల్లో వస్తున్నటువంటి మార్పులపై ఉదాహరణల ద్వారా వివరిస్తూ చక్కటి భవిష్యత్తును అందుకోవాలంటే ప్రతి విద్యార్థి బాధ్యతగా పాటించాల్సిన అంశాలను వివరించారు.సోషల్ మీడియాలో దూరంగా ఉండాల్సిన విషయాల గురించి తెలియజేశారు.పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు డా. ఎం వి కాళేశ్వరరావు తండ్రి ,కీ.శే మంత్రి సూర్య ప్రకాశరావు జ్ఞాపకర్థంగా పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ రైటింగ్ కిట్టులను పంపిణీ చేశారు. విద్యార్థులు వివిధ పిరమిడ్ ఆకృతులలో జెండాకు వందనం సమర్పించడం చూపరులను ఆకట్టుకుంది.కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ విజయ్, కమిటీ సభ్యులు సతీష్,ఉపాధ్యాయులు భద్రమ్మ, రాధా, భవాని, సీత, శాంతి, కామేశ్వరరావు, రాజులు, ధీరజ్ విద్యార్థులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# జండా వందన కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా



**జనవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మైదుకూరు పట్టణం రాయల కూడలిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేసి వందనం చేసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్. మైదుకూరు కూడలిలో జండా వందనం చేసి పండుగ లా జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలియజేశారు. స్వాతంత్రం ఆగస్టు 15న వచ్చినప్పటికీ జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున పూర్తి స్వాతంత్రం లభించిందన్నారు. మైదుకూరు కూడలిలో 101 అడుగుల జాతీయ పతాక జెండా ఎంతో ఆకర్షణగా ఉందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు ,అధికారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా అధికార యంత్రాంగం




**జనవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** 77వ భారత గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న వేడుకలలో జాతీయ పతాకావిష్కరణ గావించి, వివిధ పటాలాల ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తున్న జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు హాజరైన జిల్లా ఎస్పీ షేల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డా. నిధి మీనా. వేడుకలకు హాజరైన జిల్లాకు చెందిన స్వతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్జీవోలు, విద్యార్థులు, నగర ప్రజలు తదితరులు.

# సహజవనరుల దోపిడి ఆపకపోతే ప్రజలతో కలిసి ఉద్యమిస్తా..

మాజీ ఎమ్మెల్యే వీరశివా



**జనవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, ఆయన తండ్రి నరసింహారెడ్డి సహజవనరుల దోపిడి ఆపకపోతే ప్రజలతో కలిసి ఉద్యమిస్తానని మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి అన్నారు. ఇసుక, మట్టి, గ్రావెల్ వగైరా సహజవనరులను అక్రమంగా రవాణా చేస్తుంటే అరికట్టాల్సిన అధికారులు దగ్గరుండి పచ్చజెండా ఊపి పంపిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఏపని చేయాలన్నా 10 పర్సెంట్ కమీషన్ ఇవ్వాలని, రోజుకు 30లక్షలు ఇంటికి చేరకుంటే పుత్తా కుటుంబానికి నిద్ర పట్టడం లేదన్నారు. సహజవనరుల దోపిడీపై త్వరలో జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసి వినతిపత్రం అందిస్తామని చర్యలు తీసుకోకుంటే ఉద్యమం తప్పదన్నారు.

# మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**జనవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరులో ప్రిన్సిపల్ డా. పి. నారాయణ రెడ్డి అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అలాగే ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం ప్రిన్సిపల్ డా. పి. నారాయణ రెడ్డి తన స్వాగత ఉపన్యాసంలో భారత రాజ్యాంగ విశిష్టతను వివరిస్తూ, స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుభావులు చేసిన త్యాగాలు, సేవలను స్మరించారు. అధ్యాపకులు, విద్యార్థుల సమిష్టి కృషి ఫలితంగా కళాశాల విద్యా, సహపాఠ్య రంగాల్లో ముందంజలో ఉందని, యూనివర్సిటీ స్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణమని తెలిపారు. అలాగే నవీన్ ఫ్రీ ఆర్?డీ క్యాంప్?కు ఎంపిక కావడం, ప్రిన్సిపల్ డా. పి. నారాయణ రెడ్డి గారికి మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి.వి. కృష్ణారెడ్డికి యూనివర్సిటీ స్థాయిలో ఎన్ఎస్ఎస్ అవార్డులు లభించడం కళాశాల ప్రతిష్టను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి.వి. కృష్ణారెడ్డికి జిల్లాస్థాయిలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గౌరవ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం కళాశాలకి గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు స్కిల్ డెవలప్?మెంట్ కార్యక్రమాల ద్వారా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్యూటీషియన్ కోర్సులు, దీర్ఘకాలిక ఇంటర్న్?షిప్ ప్రోగ్రాములు వంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని, మెరుగైన నైపుణ్యాలు సాధించి మంచి ప్యాకేజీ ఉద్యోగాలు పొందుతున్నారని పేర్కొంటూ, కళాశాలలో అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అయిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి.వి. కృష్ణారెడ్డిని ప్రిన్సిపల్ డా. పి. నారాయణ రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు హృదయపూర్వకంగా అభినందించారు.ఫిబ్రవరిలో బిజెపిలో చేరుతున్నానని వెయ్యి వాహనాలతో విజయవాడకు ర్యాలీగా వెళ్ళడమా లేక కమలాపురంలో భారీగా బహిరంగ సభ ఏర్పాటు చేసి పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు వీరశివారెడ్డి పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.

# పోడూరు ఎంపీడీవో మంగా కుమారి కి ఉత్తమ సేవా అవార్డు.



**పోడూరు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 26 :** పోడూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి మంగ కుమారి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఇచ్చే ఉత్తమ సేవ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయము వద్ద సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా పరిషత్తు సి ఇ వో శ్రీహరి జిల్లా పరిషత్ చైర్మన్ సుంకర పద్మశ్రీ చేతుల మీదుగా ఎంపీడీఓ మంగా కుమారి అందుకున్నారు.ఎంపీడీవో మంగా కుమారి ఉత్తమ సేవా అవార్డు అందుకున్నందుకు ఎంపిపి సబ్బితి సుమంగళి పోడూరు మండల టిడిపి అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు పలువురు ఎంపీటీసీలు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# కోనేపల్లి ప్రాథమిక పాఠశాల కి విరాళాల వెల్లువ



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** అనంతపురం జిల్లా పామిడి మండలంలోని కోనేపల్లి ప్రాథమిక పాఠశాలలో 77 వ రిపబ్లిక్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాలకి అవసరం అయిన వాటర్ ప్లాంట్ ,బాటిల్స్ ట్యాంక్ ను వితరణ గ్రామస్తులు చేశారు. వీరినీ ఉపాధ్యాయులు , గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రహరీ గోడ కి దాదాపు 1లక్ష రూపాయ లు కూడా మిగతా ప్రజలు ప్రకటించారు. రామాంజీ నాయక్ సిమెంట్ , హెమ్ 10వేలు, రామాంజీ టీచర్ 10వేలు, సర్పంచ్ వెంకటేశ్ నాయక్ 10 వేలు మరియు సచివాలయం సిబ్బంది 5వేలు, ఓబులయ్య 10వేలు, రమేష్ నాయక్ 10వేలు, రామకృష్ణ 5వేలు, అంజనీ శేషు 5 వేలు, పురందర 10వేలు ఇవ్వగ ప్రసన్న కుమార్ గేట్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసుదేవు, రామాంజనేయులు, అంగన్వాడి టీచర్ మద్దిలేటమ్మ, సర్పంచ్ వెంకటేశ్ నాయక్, కూటమి నాయకులు రామాంజి నాయక్, రమేష్ నాయక్, ఓబులయ్య, రామకృష్ణ, రామాంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** అనంతపురం జిల్లా పామిడి పట్టణంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహనీయులను స్మరించుకుంటూ చిన్నారుల వేషధారణలు, చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ ఆర్.అనురాధ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో లక్ష్యసాధన ఉండాలి.

టిడిపి బీసీ నాయకులు తిన్నెలపూడి సిద్దు.



**ముత్తుకూరు, జనవరి 26( ప్రజా జ్యోతి) :** విద్యార్థి దశలో లక్ష్యసాధన ఉండాలని అలా ఉన్నప్పుడే విజయాన్ని చేరుకుంటామని పంటపాలెం గ్రామపంచాయతీ అధికార పార్టీ బీసీ నాయకులు తిన్నెలపూడి సిద్దు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులతోపాటు ఆయన హాజరయ్యారు. పాఠశాల నిర్వహించిన క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ కార్యక్రమాన్ని దాతగా తిన్నెల పూడి నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని సొంత నిధులు ఖర్చుపెట్టి తన చేతుల మీదగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులకు అండగా ఉంటామని అన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సాయం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రావి విజయకుమార్ రెడ్డి, అధికార పార్టీ నాయకులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, వడ్లమూడి రమణయ్య నాయుడు, షేక్ మైనుద్దీన్, పాకం అనిల్, నాగేంద్ర, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ పాలకవర్గం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం దేశానికి బలమైన పునాది

– పంచాయతీ ఈ. ఓ పొన్నాడ జగదీశ్వర రావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**భారత రాజ్యాంగం మన దేశానికి బలమైన పునాది అని పంచాయతీ ఈ. ఓ పొన్నాడ జగదీశ్వర రావు అన్నారు. పొందూరు మేజర్ పంచాయతీ ఆవరణంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ ,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి , జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈయనతో పాటు ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ,మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ గాంధీజీ ,అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలతో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు.డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతీ భారతీ యుడికి హక్కులు , భాధ్యతలను స్పష్టంగా నిర్దేశించిం దన్నారు .గణతంత్ర్య దినోత్సవం మనకు రాజ్యాంగ ప్రాముఖ్యతను గుర్తు చేసే పవిత్రమైన దినమన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,మాజీ ఎంపీటీసీ కోరుకొండ సాయికుమార్ ,మాజీ ఎంపీటీసీ అనకాపల్లి అనూష , రిటైర్డ్ ఉపాద్యాయులు కోరుకొండ విజయ్ కుమార్ , పంచాయతీ సిబ్బంది ,ప్రజాప్రతినిధులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రామవరం పాడు గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

స్కూల్ గెట్ తాళాలు!..

స్కూల్ బయటఆవరణలో గణతంత్ర దినోత్సవం జరుపుకున్న దృశ్యం!..



**వి.ఆర్.పురం,జనవరి26(ప్రజాజ్యోతి) :** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వి.ఆర్.పురంమండలం రామవరం గ్రామపంచాయతీ పరిధిలో రామవరంపాడు గ్రామంలో ఉన్న పాఠశాలస్థలదాత గెట్ కి తాళాలు వేయడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడియం, శ్రీను,పాఠశాల సిబ్బంది, గ్రామస్తులతో కలిసి గణతంత్ర దినోత్సవం గెట్ ముందు ఆరు బయటజరుపుకున్నారు.ఈకార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయులు పి శ్రీను, అంగన్వాడీ టీచర్ అరుణ,ఆయా కుంజ సరిత,గ్రామస్తులు కుంజా నాగేశ్వరరావు,కుంజా ముతయ్య, సరియం కృష్ణ,కుంజా రమేష్,తదితరులుపాల్గొననున్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎర్రగుంట్ల పోలీసులకు ఘన సత్కారం



**జనవరి 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎర్రగుంట్ల సర్కిల్ పోలీస్ విభాగానికి చెందిన అధికారులకు జిల్లా స్థాయిలో విశేష గౌరవం దక్కింది. ఎర్రగుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి ఉత్తమ విధి నిర్వహణకు గాను ఉత్తమ సిఐ అవార్డుకు ఎంపికయ్యారు. అలాగే ఎస్సై నాగ మురళి కూడా ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో చూపిన నిబద్ధతకు ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఐ.ఎ.ఎస్., జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.జాయింట్ కలెక్టర్ నిధి మీనా చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఎర్రగుంట్ల మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్ అమలు చేయడంలో సి.ఐ విశ్వనాథ్ రెడ్డి అలాగే ఎస్సై నాగ మురళి చేసిన సేవలను జిల్లా అధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ గౌరవం ఎర్రగుంట్ల పోలీస్ విభాగానికి గర్వకారణమని, భవిష్యత్తులో మరింత ఉత్తమ సేవలు అందిస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీస్ అధికారులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ప్రపంచం లోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం

– ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు

– ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:** ప్రపంచం లోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం అని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కిల్లి ఉషారాణి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు మాట్లాడుతూ 1950 జనవరి 26 న భారత దేశానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చి , భారతదేశం ఒక సార్వభౌమ ,లౌకిక ,ప్రజాస్వామ్య గణతంత్ర్య దేశంగా అవతరించిందన్నారు.ప్రతీ పౌరునికి భారత రాజ్యాంగం స్వేచ్ఛ , సమానత్వం , న్యాయం ,సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రసాదించిందన్నారు. మన భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సేవలు అమూల్యమైనవన్నారు. ఎంతోమంది మహానుభావుల త్యాగఫలంతో వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగ బద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వర రావు ,డిప్యూటీ ఎంపిడిఓ – 1 పొందూరు సింహాచలం, డిప్యూటీ ఎంపిడిఓ – 2 దుంపల అప్పన్న , ఏ పీ.ఓ పైల శ్రీనివాస రావు , ఏపియంలు రామ్మూర్తి ,గురుగుబెల్లి శ్యామల రావు ,సీనియర్ అసిస్టెంట్ కోనారి ఆంజనేయులు , జూనియర్ అసిస్టెంట్ సునీల్ , టైపిస్ట్ రాజేష్ ,ఆర్.ఎం.బి జె.ఈ పి.టి రాజు ,మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పుట్టినరోజు



**బుట్టాయగూడెం జనవరి26(ప్రజాజ్యోతి):–** పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పుట్టినరోజు వేడుకలను మండలంలోని దుద్దుకూరులోని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదినం వేడుకలకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.పదవిలో ఉన్న లేకపోయినా ఇంతటి ప్రేమ అభిమానాన్ని చూపించినందుకు నియోజకవర్గంలోని ప్రజలందరికీ రుణపడి ఉంటానని ఆయన అన్నారు.మళ్ళీ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేస్తానని తెల్లం బాలరాజు భావోద్వేగంతో చెప్పారు.

# ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్న మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్, జనవరి 26, (ప్రజా జ్యోతి న్యూస్)** :ఉద్యోగ బాధ్యతలలో ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డికి 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కడప జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో కడప జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు తమ బాధ్యతలను మరింతగా పెంచిందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

# విద్యార్థి దశ క్రమశిక్షణకు నిలయం

టిడిపి నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ.



**ముత్తుకూరు, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** విద్యార్థి దశ క్రమశిక్షణకు నిలయం లాంటిదని తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గౌరవాధ్యక్షులు రాష్ట్ర బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ అన్నారు. సోమవారం బ్రహ్మ దేవి జడ్పీ హైస్కూల్ నందు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. స్వతంత్ర పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని వారి త్యాగాల ఫలితమే నేడు వాటి ఫలాలు అనుభవిస్తున్నామన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని విజయాలు సాధించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా ఉంటా

శ్రీ సాయి సంజీవిని మహిళా నడక యోగా ఆరోగ్య సేవా సంస్థ అధ్యక్షురాలు గుర్రాల అమల



**అయినవిల్లి ప్రజా జ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అనారోగ్యం తో బాధపడుతూ, నిస్సా యక స్థితిలో,ఆర్ధికంగా ఇబ్బంది పడుతున్న కే జగన్నాపురం అయినవిల్లి మండలం నకు చెందిన 70 సంవత్సరాల కమ్మ సత్తి వెర్రమ్మ కు ఒక సవత్సరం పాటు ప్రతి నెలా ఏ .వేమవరం , నామాల వారి పాలెం గ్రామానికి చెందిన ముసిని రాంబాబు సహాయార్థం బియ్యం కిరణ్ కాయగూరలు అమల చేతులు మీదుగా ఈ జనవరి నెల ఇవ్వడం జరిగింది అమల చేస్తున్న గొప్ప పనిని క్లబ్ ట్రెసరర్, జిల్లా డిప్యూటీ గవర్నర్ జల్లి సుజాత అమలను అభినందించారు.

# తోటపల్లి శ్రీ ఆదిత్యా పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

దేశభక్తిని చాటేలా వస్త్రధారణలతో ఆకట్టుకున్న విద్యార్థులు



**ఎటపాక,జనవరి 26,ప్రజాజ్యోతి:** తోటపల్లి శ్రీ ఆదిత్య పాఠశాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కరెస్పాండెంట్ కడియాల వెంకట్ జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు ఇందులో భాగంగా విద్యార్థులకు మిఠాయిలు పంచారు.అనంతరం ప్రధాన రహదారి పక్కన గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మల్లిక, శ్రీనివాసరావు,సంధ్య, ప్రసన్న, అప్పాజీబాబు,వరలక్ష్మి, నమృత,నాగేంద్రమ్మ, రమాదేవి, శివదేవి ఇమాన్సి, వెంకటలక్ష్మి , జయంతి,వాసవి,శివాని, శ్రీనివాస్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం పోలీస్ స్టేషన్ నందు గణతంత్ర దినోత్సవం



సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించడమైనది సదరు కార్యక్రమంలో అన్నవరం పోలీస్ వారు మరియు అన్నవరం ప్రభుత్వ హైస్కూలు స్టూడెంట్స్ మరియు మాస్టారు పాల్గొన్నారు సదరు కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నవరం ఎస్ఐ హరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశనుంచే నిర్దేశిత లక్ష్యాన్ని పెట్టుకుని అది నెరవేరే దిశగా చదువుకోవాలని మంచి గుణములు అలవర్చుకోవాలని మన జాతీయ నాయకుల యొక్క త్యాగాలను గుర్తు చేస్తూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచారు సిబ్బందితో మాట్లాడుతూ మనకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఈ యొక్క చట్టాన్ని అమలుపరుస్తూ ప్రజలకు మరింత చెరువు కావాలని ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న మహిళల భద్రత గంజాయి నిర్మూలన కొత్త చట్టాలపై అవగాహన మరియు దొంగతనాలను తగ్గించుట మరియు ప్రమాదాలు నివారించుట మరియు సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు మరింత చెరువు కావాలని తెలపడం అయినది

# బద్వేల్ సబ్ జైల్ సూపరింటెండెంట్ శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



**బద్వేల్ జనవరి 26 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ సబ్ జైల్ నందు సూపరింటెండెంట్ శ్రీహరి ఆధ్వర్యంలో గౌరవ వందనం అనంతరం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ శ్రీహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం సబ్ జైల్ సిబ్బంది ఖైదీలు పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం అర్పించారు. ఈ సందర్భంగా బద్వేల్ సబ్ జైలు సూపరింటెండెంట్ శ్రీహరి మాట్లాడుతూ చిన్న చిన్న తప్పులు చేస్తూ జైలుకు వస్తుంటారు బయట ఉండేవారు మంచివారు లోపల ఉండేవారు నేరస్తులు కాదని, లోపల ఉన్న ఖైదీలు బయటికి వెళ్ళిన తర్వాత మళ్లీ ఇటువంటి తప్పులు చేయకుండా మంచి జీవితం గడపాలని దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచారు. జెండా పతాకావిష్కరణ తర్వాత జైలు సిబ్బంది ఖైదీలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు, పి వి ఎస్ కామేశ్వరరావు, పి, రామ్ కుమార్, వార్డెన్లు, సుబ్బారెడ్డి, సంతోష్, షఫీ, హోంగార్డు సౌజన్య, పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్న సీఐ లింగప్ప




**బద్వేల్, జనవరి 26, (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉద్యోగ బాధ్యతలలో ఉత్తమ సేవలు అందించిన బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప కు 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కడప జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో కడప జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సీఐ లింగప్ప మాట్లాడుతూ ఈ అవార్డు తమ బాధ్యతలను మరింతగా పెంచిందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

## దేశానికి మార్గదర్శకం భారత రాజ్యాంగం

– విద్యార్థులు చిన్ననాటి నుండే దేశభక్తిని అలవరుచుకోవాలి

– ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , (ప్రజాజ్యోతి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం భారతదేశానికి మార్గదర్శకం అని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో న్యూ ఆర్ ఆర్ పేట లో గల కేర్ అండ్ షేర్ ఎలిమెంటరీ స్కూల్ , దేవినేని వెంకట రమణ హై స్కూల్ లలో నిర్వహించిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన భారత రాజ్యాంగం వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు పొందిందన్నారు. ప్రతి భారతీయుడికి హక్కులు , బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించిందన్నారు. విద్య అనేది జీవితాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ఉన్నత స్థానాలను అధిరోహించి, లక్ష్యంతో కష్టపడి చదవాలని, తల్లిదండ్రులతో ప్రేమానురాగాలతో మెలగాలని, ఉపాధ్యాయుల పట్ల క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. అదేవిధంగా, 10వ తరగతి విద్యార్థులకు త్వరలో జరగబోయే పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఆల్ ది బెస్ట్ విషెస్ తెలియజేశారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా పరీక్షలకు హాజరుకావాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బద్వేల్ : మార్కెట్ యార్డు చైర్మన్ నారిశెట్టి సుప్రజ



**గోపవరం జనవరి 26 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి ,జెండా వందనం చేసి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ. ఈ సందర్భంగా చైర్మన్ సుప్రజ గారు మాట్లాడుతూ, పరాయిపాలన నుండి ఎంతో మంది త్యాగధనుల పోరాటం ద్వారా భారతదేశానికి విముక్తి పొంది స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చి, పటిష్టమైన రాజ్యాంగ రూపకల్పన ద్వారా ప్రజలందరికీ స్వేచ్ఛా సమానత్వాన్ని అందించిన రోజు 26 జనవరి 1950 తేదీన గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం సంతోషమని, ప్రతి పౌరుడు నా దేశం నా బాధ్యత అనే విధంగా దేశాన్ని రక్షించుకోవడం, దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమానత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు సెక్రెటరీ ప్రతాప్ ,చిన్ని సుబ్బారావు, శివకుమార్, కుప్పయ్య,నాగరాజు ,మాస్నేనమ్మ ,వెంకటసుబ్బయ్య , బొమ్మనా ప్రతాప్ ,అధికారులు, సిబ్బంది,బీజేపీ లీడర్స్ రామసుబ్బారెడ్డి , నాగేంద్ర తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపీ జెన్కో మోతుగూడెంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



**జనవరి 26 (ప్రజా జ్యోతి న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఏపీ జెన్కో మోతుగూడెం లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ చీఫ్ ఇంజనీర్ చిన్న కామేశ్వరరావు డి ఈ బాలకృష్ణ డి ఈ టెక్నికల్ శివ ప్రసాద్ ఎస్ ఏ ఓ శివప్రసాద్ ఎఎస్ఓ ఇంచార్జ్ టెక్ ప్రసాద్ డి ఏ ఐ పాఠశాల హెచ్ఎం విద్యార్థులు మరియు ఏపీ జెన్కో ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెనుమల్లె-లక్ష్మీవాడలో ఘనంగ గణతంత్ర దినోత్సవం

**కాట్రేనికోన ప్రజా జ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పెనుమల్లె-లక్ష్మీవాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు శిరిగిబత్తిన రాజేశ్వరి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. భారతదేశానికి స్వాతంత్రఫలాలు సిద్ధించడానికి, దేశనాయకుల చేసిన త్యాగలాను ప్రతిఒక్కరు గుర్తుతెచ్చుకోవాలని జాతీయజెండాను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎగురువేశారు. స్వతంత్ర సమరయోధులను గుర్తుతెస్తూ విద్యార్థుల వేషధారణ అబ్బురపరిచారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో భారతదేశం గర్వించదగ్గ నాయకులను అందరూ గుర్తుచేసుకోవాలనే లక్ష్యంతో ప్రత్యేక వస్త్రాలంకరణతో దేశభక్తి ఆవిష్కృతమైంది. భారతదేశ స్వాతంత్రం ముందు, స్వాతంత్రం




తర్వాత అనేక మార్పులు చెందిందని, ఎంతోమంది త్యాగమూర్తులు ఫలమే గణతంత్రమనీ ప్రధానోపాధ్యాయులు అన్నారు. 1950 జనవరి 26 వ తేదీన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని,అప్పటినుండి భారతదేశానికి ఒక రాజ్యాంగం ఉందని,రాజ్యాంగాన్ని సృష్టించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్మన్ గా ఉన్నారని అన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి జీవించాలని తెలిపారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా తరగతిగధులను అందంగా అలకరించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు నాయకులు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుమల్లె సర్పంచ్ వంకా ఏడుకొండలు, బంటుమిల్లి సర్పంచ్ గుత్తుల సత్యనారాయణ,ఉప్పూడి సొసైటీ అధ్యక్షులు వంగా వాసు కాపు, హైస్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ వంగా సత్తిరాజు,గుత్తుల రవీంద్రనాథ్,ఉపాధ్యాయులు గంగరాజు,చంద్రశేఖర్,ఉషారాణి,రుద్రతేజ, ఎస్ యం సి సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జానపద కళకు జేజేలు,గణతంత్ర వేడుకల్లో చెర్లోపల్లి కృష్ణవేణికి అవార్డు.

ప్రశంస పత్రాన్ని అందించి,కృష్ణవేణికు ఘన సన్మానం చేసిన ఉన్నతాధికారులు.

మారుమూల ప్రాంతంలో జానపద కళలో ప్రావీణ్యం ప్రదర్శించడంపై హర్షం వ్యక్తం చేస్తున్న కళ్యాణదుర్గం ప్రజలు.

అంతరించిపోతున్న జానపద కళలకు ప్రాణం పోస్తూ,కళే ఊపిరిగా చెర్లోపల్లి గ్రామం.




**కళ్యాణదుర్గం : జనవరి 26,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు అనంతపురం జిల్లా? కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా జిల్లాలోని వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా,జానపద కళా విభాగంలో తనదైన ముద్ర వేసి,ఎన్నో అవార్డులు కొల్లగొట్టిన శెట్టూరు మండలం,చెర్లోపల్లి గ్రామానికి చెందిన ఎస్.కృష్ణవేణి జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. అధికారుల చేతుల మీదుగా పురస్కార ప్రదానం ?జానపద కళల పరిరక్షణకు,వాటిని భావి తరాలకు అందించడంలో కృష్ణవేణి చేస్తున్న నిరంతర కృషిని ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ గారు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎస్పీ.పి జగదీష్ గారు,జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) ఏ.మలోల గారు ?వీరి సమక్షంలో కృష్ణవేణికి ప్రశంస పత్రాన్ని అందించి,ఘనంగా సన్మానించడం జరిగింది. కళే ఊపిరిగా భావిస్తున్న చెర్లోపల్లి వంటి చిన్న గ్రామం నుండి నేడు ఇక్కడికి వచ్చి, జానపద బాణీలతో జిల్లా వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవడం వెనుక ఆమె ఎంతో శ్రమ దాగి ఉందని అదేవిధంగా, అంతరించిపోతున్న జానపద కళలకు ప్రాణం పోస్తూ,అనేక వేదికలపై తన గళంతో,ప్రదర్శనలతో అలరించిన ఆమెను ఈ అవార్డు వరించడం పట్ల స్థానిక ప్రజలు,కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కళాకారులను ప్రోత్సహించడం అంటే మన సంస్కృతిని గౌరవించుకోవడమేనని,మరియు కృష్ణవేణి మరిన్ని విజయాలు సాధించి,జిల్లా కీర్తిని రాష్ట్రవ్యాప్తంగా చాటాలని ఆకాంక్షిద్దామని,జానపద కళ మన సంస్కృతికి మూలం. ఆ మూలాలను కాపాడుకోవడమే నా లక్ష్యం అంటూ కృష్ణవేణి పేర్కొంది. ఈ రోజు జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం నా బాధ్యతను మరింత పెంచిందని ఈ సందర్భంగా ఎస్.కృష్ణవేణి వివరించింది.

## కే.ఎల్.ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి జనవరి 26 :** చింతకొమ్మదిన్నె మండలంలోని స్థానిక కే.ఎల్.ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కందుల రాజేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన ఎందరో వీరులను స్మరించుకోవాలని, రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. దేశ పురోగతిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. రత్నమ్మ గారు తన ప్రసంగంలో,భారతదేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశం నుంచి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలంటే ప్రతి ఒక్కరూ పునరంకిత భావంతో పనిచేయాలని, భావి భారత పౌరులైన విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని తెలిపారు. అంతకుముందు జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థినుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. తదనంతరం డిప్లొమా విద్యార్థినులు ప్రదర్శించిన పిరమిడ్ విన్యాసాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చివరగా అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల విభాగాధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మువ్వన్నెల జెండా రెపరెపలు



**చింతకొమ్మదిన్నె (ప్రజాజ్యోతి) జనవరి 26 :** ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే. అంకయ్య కుమార్ మాట్లాడుతూ, అనేక మంది మహనీయుల త్యాగఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని తెలిపారు. వారి స్ఫూర్తితోనే భారత రాజ్యాంగాన్ని రూపొందించి, 1950 జనవరి 26న భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించిందని పేర్కొన్నారు. దేశంలో విభిన్న జాతులు, వర్గాలు, మతాలు ఉన్నప్పటికీ అందరిని ఏకం చేసే పండుగ గణతంత్ర దినోత్సవమని అన్నారు. రైతులకు విస్తరణ సేవలను సకాలంలో అందించి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంకితభావంతో పనిచేసి కృషి విజ్ఞాన కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విశ్రాంత కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎన్. కృష్ణప్రియ మాట్లాడుతూ, అనాటి మహనీయుల నిస్వార్థ త్యాగాల వల్లనే మనకు స్వాతంత్రం లభించిందని, మన కర్తవ్యాలను నిజాయితీగా నిర్వర్తించడమే దేశానికి మనం అందించే గొప్ప బహుమతి అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. కృష్ణప్రియ సొంత ఖర్చులతో పురస్కరించుకుని సిబ్బందికి నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ పి. మహేష్ బాబు, డాక్టర్ కే. సాయి మహేశ్వరి, డాక్టర్ ఎస్. మానస, డాక్టర్ ఐ. సురేష్ కుమార్ రెడ్డి తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు. హాజరైన మాజీ శాసనసభ్యులురాలు విజయమ్మ




**గోపవరం జనవరి 26 (ప్రజా జ్యోతి న్యూస్) :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈరోజు బద్వేల్ పట్టణంలోని ఎస్బీవీఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి విజయమ్మ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# వివేకానంద పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు.

జవాన్ ఇమ్రాన్ ఖాన్ సాహసగాథకు సత్కారం.



**కళ్యాణదుర్గం : జనవరి 26, (ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కళ్యాణదుర్గంలోని శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్ నందు నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ ఇమ్రాన్ ఖాన్ గారి సాహస గాథను స్మరించుకుంటూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. శ్రీ ఇమ్రాన్ ఖాన్ జూన్ 02,2005న శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్?లో చేరి2009-10 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేశారు. చదువు పూర్తయిన వెంటనే 2011 సంవత్సరంలో భారత సైన్యంలో ఉద్యోగం సాధించి, దేశసేవలో అడుగుపెట్టారు. ఆయనకు మొదటి నియామకం జమ్మూ & కాశ్మీర్?లో లభించింది. అక్కడ బద్వేల్‌పాటు సేవలందించారు. 25వ బెటాలియన్ బ్యాచ్?లో భాగమై దేశ రక్షణలో కీలక పాత్ర పోషించారు. 2019 నుండి 2022 వరకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గారి వద్ద బ్లాక్ కమాండోగా విధులు నిర్వర్తించారు. అలాగే ఆపరేషన్ సిందూర్ వంటి కీలక ఆపరేషన్?లలో కూడా పాల్గొని తన ధైర్యసాహసాలను చాటుకున్నారు. ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్? లో సైన్యంలో కొత్తగా చేరిన జవాన్లకు శిక్షణ అందిస్తూ దేశ రక్షణకు మరింత బలం చేకూరుస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల అకాడమిక్ డైరెక్టర్లు కె.సంగప్ప,కె.నరసింహాచారి, కరెస్పాండెంట్ సునీత సంగప్ప,హెడ్మాస్టర్ సి.విశ్వ నాథ్,హై స్కూల్ ఇన్‌చార్జ్ సి.గంగాధర, ప్రైమరీ ఇంఛార్జి ఎన్.భూలక్ష్మి పాల్గొని,ఇమ్రాన్ ఖాన్ గారి సేవలను కొనియాడారు. ఆయన సాధించిన విజయాలు విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ,పట్టుదల ఉంటే గ్రామీణ ప్రాంతాల నుండి కూడా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ క్రమంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండాను ఎగరవేసి,గొప్ప మహనీయుల గుర్తు స్మరించుకుంటూ ఆటల పాటలతో,నృత్యాలతో విందు చేస్తూ,ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమ తులు అందించి ఉపాధ్యాయుల పట్ల ఎంతో గొప్పగా వివరిస్తూ,ఎంతో ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ప్రధానోపాధ్యాయులు, పాల్గొనడం జరిగింది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,